ప్రజాశక్తి
గురువారం 5 జనవరి 2023 8 పేజీలు

గుంటూరు పల్నాడు

ధాన్యం సేకరణ లక్ష్యం భారీగా కుదింపు

- 9 లక్షల టన్నుల ఉత్పత్తికి 98 వేల టన్నులే లక్ష్యం
- పౌరసరఫరాల శాఖ పాత్ర నామమాత్రమే!

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

ఉమ్మడి గుంటూరు జిల్లాలో గతేడాది 3.25 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించగా ఈ ఏడాది అందుకు భిన్నంగా సేకరణ లక్ష్యాన్ని భారీగా కుదించారు. లక్ష్యం నిర్ధారణలో భారీగా వ్యత్యాసాలు కన్పిస్తున్నాయి. దీంతో గుంటూరు, పల్నాడు జిల్లాల్లో రానున్న ఏడాది కాలంలో రేషన్ బియ్యం సరఫరాకు ఇతర జిల్లాలపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడనుంది.

గుంటూరు జిల్లాలో ఈ ఏడాది లక్షా 70 వేల ఎకరాల్లో, పల్నాడు జిల్లాలో లక్షా 12 వేల ఎకరాల్లోనే వరి సాగైంది. రెండు జిల్లాల మీద 2.82 లక్షల ఎకరాల్లో వరి సగవగా 9 లక్షల టన్నుల

▸ 2లో

మార్కెట్‌లో అధిక ధర ఉంది

ప్రస్తుతం గ్రేడ్ 'ఎ' రకానికి ప్రభుత్వం నిర్ధేశించిన ఎంఎస్‌పి ధర కంటే అధిక ధరలే వస్తున్నాయని అందువల్ల రైతులు ఆర్‌బికేలకు ఎక్కువగా రావడం లేదని పౌరసరఫరాల శాఖ గుంటూరు జిల్లా మేనేజరు జి.లక్ష్మీ తెలిపారు. తమకు 37 వేల టన్నుల లక్ష్యంగా నిర్ధేశించగా ఇప్పటి వరకు 5,500 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు వివరించారు. జిల్లాలో బిపిటి, సన్న రకం ఎక్కువగా సాగు చేసినందున ఎక్కువ మంది రైతులు గృహ వినియోగానికి కేటాయించుకుంటున్నారని తెలిపారు. మరోవైపు కొంత మంది రైతులు ఇప్పుడే విక్రయించేందుకు సుముఖత చూపడం లేదని, పొలాల్లోనే కుప్పలు వేస్తున్నారని చెప్పారు. రైతులు ఎవరైనా సరే కనీస మద్దతు ధర కంటే తక్కువ ధరకు విక్రయించుకోవద్దని, ఆర్‌బికేల ద్వారా తమ శాఖ కొనుగోలు చేస్తుందని అన్నారు.

జి.లక్ష్మీ, పౌరసరఫరాలశాఖ డిఎం

తాడేపల్లిలో జీవో ప్రతులను దహనం చేస్తున్న సిపిఎం నాయకులు

చీకటి జీవో ఉపసంహరించుకునే వరకూ పోరాటం

4,5 లో

సత్తెనపల్లిలో తహాశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు

అంధులకు ల్యాప్‌టాప్‌లు

- బ్రెయిలీ జయంతి ఉత్సవాల్లో జెసి రాజకుమారి
- వివిధ సమస్యలపై విన్నవించిన అసోసియేషన్ల ప్రతినిధులు

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న జెసి రాజకుమారి

అంధులకు విద్యాదానం చేసిన బ్రెయిలీ చిరస్మరణీయులని జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి అన్నారు. లూయిస్ బ్రెయిలీ 214వ జయంతి సందర్భంగా విభిన్న ప్రతిభావంతులు, ట్రాన్స్ జెండర్స్, వృద్ధుల సంక్షేమ శాఖ సంయుక్త సంచాలకులు సిహెచ్ సువార్త ఆధ్యక్షతన స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని విభిన్న ప్రతిభావంతుల వసతి గృహ ఆవరణలో బుధవారం నిర్వహించారు. బ్రెయిలీ విగ్రహానికి, చిత్రపటానికి జెసి రాజకుమారి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం జెసి మాట్లాడుతూ ప్రస్తుతం గుంటూరు జిల్లాలో 8 వేల మంది అంధులున్నారని, వారికి అడ్వాన్స్ టెక్నాలజీ ద్వారా బ్రెయిలీ లిపి ఉన్న ల్యాప్‌టాప్‌లు అందిస్తామని చెప్పారు. ఎవరూ ఆత్మనూన్యతా భావంతో ఉండొద్దని, తల్లితండ్రులు, పిల్లలకు సూచించారు. వీరు ఇతరుల కంటే తక్కువేం కాదని, ఎవరూ చేయలేని కష్టమైన పనులు కూడా సాధించగల సత్తా అంధుల్లో ఉందని అన్నారు. సమాజం వారికి ఇవ్వాల్సిన సపోర్ట్ ఇస్తే వారి కుటుంబానికి ఎటువంటి ఇబ్బందీ లేకుండా భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదుగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. సిహెచ్ సువార్త మాట్లాడుతూ 2014 నుండి స్పెషల్ రిక్రూట్మెంట్ ట్రైల్ ద్వారా 95 మంది అంధులకు ఉద్యోగ అవకాశాలు కల్పించగా 2022-23లో 24 బ్యాక్ లాగ్ వేకెన్సీలు గుర్తించి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వివిధ అసోసియేషన్ల ప్రతినిధులు పలు సమస్యలను జెసి దృష్టికి తెచ్చారు. బయోమెట్రిక్, ముఖ ఆధారిత హాజరు నుండి మినహాయింపు ఇవ్వాలని, జిల్లాలో బ్లైండ్ హోమ్, కమ్యూనిటీ హాల్, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలని, కంప్యూటర్ ట్రైనింగ్, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. దృష్టి లోపం గల వారు శాఖాపరంగా ఎదుర్కొంటున్న సమస్యలను, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, ఇతర అంశాలను పరిష్కరిస్తామని జెసి హామీనిచ్చారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ప్రేమకుమారి, వివిధ సంఘాల నాయకులు కె.సుబ్బారావు, రామకృష్ణారెడ్డి, అనిల్, పివిఎస్ నాగేశ్వరరావు, అంకమ్మరావు పాల్గొన్నారు.

రూ.150 కోట్లతో అభివృద్ధి పనులు

నగర కమిషనర్ కీర్తి చేకూరి

8 లో

పక్కాగా శాశ్వత భూ హక్కు సర్వే

పొన్నూరు పట్టణంలో సర్వేను ప్రారంభించిన కలెక్టర్

భీమవరంలో నిర్వహిస్తున్న సిఐటియు రాష్ట్ర మహాసభకు హాజరై, చర్చల్లో పాల్గొన్న సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయులు నాయక్, గుంటూరు జిల్లా అధ్యక్షులు డి.లక్ష్మీనారాయణ, కార్యదర్శి బి.లక్ష్మణరావు

పొగాకు రైతులకు వడ్డీలేని రుణం

- సగానికిపైగా విస్తీర్ణంలో పంట నష్టం
- బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అద్దంకి శ్రీధర్ బాబు

వార్త మెయిన్‌లో

కబడ్డీలో తలపడుతున్న క్రీడాకారులు

8 లో

పాలిటెక్నిక్ స్పోర్ట్స్‌మీట్ ప్రారంభం

నల్లపాటి శివరామ చంద్ర శేఖర్ కు సతీవియోగం

ప్రజాశక్తి-నరసరావుపేట

జిడిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ నల్లపాటి శివరామ చంద్రశేఖర్ (చంద్రం) భార్య, టిడిపి రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రామ చంద్రప్రసాద్ తల్లి ప్రమీలా దేవి (72) బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. కొంతకాలంగా స్వల్ప అనా రోగ్యంతో బాధపడుతున్న ఆమె వైద్యుల సలహా మేరకు ఇంటి వద్దనే చికిత్స పొందుతున్నారు. బుధవారం పరిస్థితి విష˘మించడంతో ఆమె తుదిశ్వాస విడిచారు. ఈవిషయం తెలుసుకున్న టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అర విందబాబు, నల్లపాటి కుటుంబ సభ్యులను కలిసి పరా మర్శించారు. ఆమె మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఆమె అంత్యక్రియలు స్వగ్రామమైన జొన్నలగడ్డ లో శుక్రవారం నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కాగా ఇటీవల నల్లపాటి శివరామ చంద్ర శేఖర్ జన్మదినం సందర్భంగా అమెరికా నుండి ఇటీవలే వచ్చి వెళ్లిన చిన్న కుమారుడు వంశీ మోహన కృష్ణ బయలుదేరారు.

పాఠశాలల్లోనే మధ్యాహ్నభోజనం తయారు చేయాలి

ప్రజాశక్తి - యద్దపాడు

మండల పరిధిలోని వంకాయలపాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, యుపి పాఠశాలను మండల ఇన్‌ఛార్జి ఎంఈఓ ఎ.శ్రీనివాస్ బుధవారం పరిశీలించారు. ఆయా పాఠశాలల్లో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన వసతులు, విద్యా బోధన తదితర అంశాలను పరిశీలించారు. వంకాయలపాడు పాఠశాలలకు మధ్యాహ్న భోజనం బయట వండి విద్యార్థులకు అందజేస్తున్న విధానం సరికాదని అన్నారు. పాఠశాలల్లోనే వంట తయారు చేసి విద్యార్థులకు అందజేయాలని ఆదేశించారు. నాడు-నేడు పనులను పరిశీలించారు.

'యాచకులకు నగదు ఇవ్వొద్దు'

ప్రజాశక్తి-మాచర్ల

యాచకులకు నగదు దానం చేసి వారిని సోమరులుగా తయారు చేయొద్దని స్థానిక శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి సూచించారు. ఈ మేరకు బుధవారం కరపత్రాలను తహ శీల్దార్ కార్యాలయంలో డిప్యూటి తహశీల్దార్ బి.వాణి చేతుల మీదుగా ఆవిష్కరించారు. డిప్యూటి తహశీల్దార్ మాట్లాడుతూ సామాజిక పునరుజ్జీవన ప్రచారంలో భాగంగా దానం చేయదలిచిన వారు నగదుకు బదులుగా యాచకులకు ఆహారం, నీరు, మందులు, దుస్తులు అందజేయాలని సూచించారు. మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ నగదు కోసం కొందరు చంటి పిల్లలతో భిక్షాటన చేస్తున్నారన్నారు. చిన్నారులను కూడా యాచకవృత్తిలోకి దించుతున్నారని చెప్పారు. కరపత్రాలను పంపిణి చేశామన్నారు.

8 నుంచి 15 వరకు సంక్రాంతి ఆటల పోటీలు

ప్రజాశక్తి-తాడేపల్లి: ఈ నెల 8వ తేదీ నుంచి 15వ తేదీ వరకు తాడేపల్లి పట్టణంలోని సుందరయ్యనగర్, మహానాడు ప్రాంతాల్లో సంక్రాంతి ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. క్రికెట్, ముగ్గుల పోటీలు, టగ్ ఆఫ్ వార్, షటిల్, క్యారమ్స్ తదితర 14 రకాల ఆటల పోటీలను నిర్వహిస్తున్నట్లు ఐద్వా, సిఐటియు, ప్రజానాట్యమండలి నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. పోటీల్లో పాల్గొనదలచిన వారు స్థానిక లీలా సుందరయ్య కళావేదిక వద్ద తమ పేర్లు నమోదు చేయించుకోవాలని కోరారు. పోటీల్లో గెలుపొందిన వారికి సంక్రాంతి పండుగ రోజులు బహుమతి ప్రదానం చేయనున్నట్లు పేర్కొన్నారు. స్థానికంగా మహిళలు, యువకులు, కార్మికులు పెద్దఎత్తున పాల్గొని ఈ పోటీలను జయప్రదం చేయాలని కోరారు.

ఉచిత శిక్షణ తీసుకుని లబ్ది పొందండి

పట్టణంలోని లీలా సుందరయ్య కళావేదికపై ఉచిత కంప్యూటర్ శిక్షణ పొంది లబ్ది పొందాలని ప్రముఖ బిల్డర్ రామిశెట్టి కొండలరావు తెలిపారు. బుధవారం శిక్షణ పూర్తి చేసుకున్న 12వ బ్యాచ్ విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ప్రజాశక్తి బుక్‌హౌస్ ఎడిటర్ ఎస్.వెంకటట్రావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో కొట్టె కరుణాకరరావు, గిరిజ, బాష, ప్రభాకర్, కంప్యూటర్ శిక్షకురాలు వాణి పాల్గొన్నారు.

జగన్ మాటలు .. నీటిమూటలు

పల్నాడు జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు

మాట్లాడుతున్న పల్నాడు జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

అధికారంలోకి రాకముందు వైఎస్ జగన్ చెప్పిన మాటలు ఆయన ముఖ్యమంత్రి అయ్యాక నీటిమూటలయ్యాయని పల్నాడు జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు విమర్శించారు. స్థానిక కన్నెగంటి హనుమంతు భవనంలో సిపిఎం పట్టణ కమిటీ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా గోపాలరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసా కల్పిస్తానని చెప్పిన ప్రభుత్వం నేడు పల్నాడులో రెండు లక్షల ఎకరాలు పడావుగా మిగిలిపోయేలా చేశారన్నారు. వ్యవసాయం పండుగని చెప్తున్న ప్రభుత్వం మిర్చి పంటలో ఎర్రనల్లి, తామర పురుగు, అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులకు ఎటువంటి సాయం కానీ, భరోసా కానీ నేటికీ కల్పించలేదని, వ్యవసాయాన్ని దండగ చేశారని విమర్శించారు. రాష్ట్రంలో పల్నాడు జిల్లా మిరప ఎంతో ప్రసిద్ధి అని, ప్రభుత్వం ఇన్సూరెన్స్ కూడా ఇవ్వకుండా ఎగ్గొట్టిందని మండిపడ్డారు. మిరపను వర్షాధార పంటగా నమోదు చేయకూడదని అన్నారు. ప్రకాశం జిల్లాలో రూ.74 వేలు ఇన్సూరెన్స్ గా ఇస్తే పల్నాడు ప్రాంతంలో కేవలం రూ.2,000 ఇన్సూరెన్స్ ఇవ్వడం దారుణమని విమర్శించారు. రాష్ట్రంలో నిరుద్యోగం ఆరు శాతం , దేశంలో 12 శాతం పెరిగిందన్నారు. కంపెనీలు, పెట్టుబడులు కాకుండా తరలిపోతున్నాయని తెలియజేశారు. గురజాల నియోజకవర్గంలో పదివేల ఎకరాల భూమి సిమెంట్ కంపెనీల చేతుల్లో ఉన్నాయన్నారు. పరిశ్రమలు ప్రారంభిస్తే ఎంతో మందికి ఉపాధి కలుగుతుందన్నారు. నియోజకవర్గంలో ప్రజలకు తాగునీరు, రైతులకు సాగునీరు ఇవ్వడం లేదన్నారు. పల్నాడు జిల్లా అబివృద్ధి చెందాలంటే నిరుద్యోగ సమస్య పోవాలని, ప్రకటనలకే పరిమితమైన సిమెంట్ కంపెనీలను స్థాపించాలని అన్నారు.

మూడున్నరేళ్లు గడిచినా జగనన్న కాలనీలు పూర్తి కాలేదని, అర్హులైన వారికి కూడా సామాజిక పింఛన్లు తొలగిస్తూ మంటూ నోటీసులు ఇచ్చారని విమర్శించారు. జీవో నెంబర్ 1 వల్ల ప్రభుత్వంపై ప్రజలు వ్యతిరేకత పెరుగుతుందని, నిర్బంధాలతో ప్రజా ఉద్యమాలను ఆప లేరన్నారు. సమావేశంలో సిపిఎం పార్టీ నాయకులు టి. శ్రీనివాసరావు, టంటం సుబ్బయ్య, బత్తుల వెంకటేశ్వర్లు, బి.నాగేశ్వరరావు, దేవళ్ల భూలక్ష్మి,షేక్ బాబు, ముక్కంటి, గుదే బిక్షలు, సంపతి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

తొక్కిసలాటపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేయండి

దళిత, బిసి సంఘాల డిమాండ్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరులో ఈనెల ఒకటో తేదీన ఉయ్యూర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన చంద్రన్న కానుకల పంపిణీలో జరిగిన తొక్కి సలాట ఘటనపై హైకోర్టు జడ్జితో విచారణ జరిపించాలని కోరుతూ స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో దళిత, బిసి సంఘాల నాయకులు నిరసన తెలిపారు. మృతి చెందిన కుటుంబాలకు రూ.కోటి పరిహారం అందివ్వాలని అన్నారు. ప్రచార ఆర్భాటంలో భాగం గా వేలాది మంది పేద , బహుజన మహిళలను టిడిపి నాయకులు సభకు తీసుకువచ్చి ఎటువంటి జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల 19 మంది గాయపడగా ముగ్గురు మరణించారనిపిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు యు.గనిరాజు, దళిత ఉద్యమ ఐక్యవేదిక అధ్యక్షులు గంటా ప్రభుదాస్, ఐఎఫ్‌టియు నాయకులు నాగేశ్వరరావు, ఎపి బిసి మహాసభ అధ్యక్షులు ఉగ్గం సాంబశివరావు, రజక సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూపూడి శ్రీనివాసరావు తెలిపారు. విధి నిర్వహణలో వైఫల్యం చెందిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని, ఘటనకు బాధ్యులైన నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి నాయకులు మంచుజోసఫ్, భీం భారత్ రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ల ప్రకాష్, వడ్డెర హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు తన్నీరు సాంబయ్య, అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల వీరాస్వామి, బిసివి నాయకులు షేక్ ఖాధర్ బాబా, షేక్ సుభానీ తదితరులు పాల్గొన్నారు.

భావ ప్రకటన స్వేచ్ఛ హక్కును కాపాడాలి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

భారత రాజ్యాంగంలో పొందుపరిచిన బావ ప్రకటన స్వేచ్ఛను కాపాడాలని అంబేద్కర్, జాషువా, పూలే, పెరియార్ నటరేచర్ ఫౌండేషన్ అధ్యక్షులు బి విల్సన్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక లాడ్జి సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత బహుజన మేధావి బైరి నరేష్‌కు మద్దతుగా దళిత బహుజన పాత్రికేయ హేతువాద సంఘాలు నిరసన ప్రదర్శన చేశారు. విల్సన్ మాట్లాడుతూ దళిత బహుజన మేధావి, హేతువాది బైరి నరేష్ అయ్యప్ప జన్మ వృత్తాంతం వివరించినందుకు కొంతమంది హిందూ మతోన్మాదులు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని ఆయనపై దాడి చేయడమే కాక అక్రమ కేసు బనాయించి అరెస్టు చేయించడాన్ని తీవ్రంగా ఖండించారు. కుల నిర్మూలనా పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బి.విజయభాస్కరరావు, జర్నలిస్టు మామిడి ప్రకాష్, అంబేద్కర్ యూత్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షులు సముద్రాల కోటేశ్వరరావు, పిడిఎస్యు రాష్ట్ర నాయకులు గనిరాజు, బహుజన మహాసభ కేంద్ర కమిటీ కార్యదర్శి జి భగత్ సింగ్, ఎస్‌సి,ఎస్‌టి ఐక్యవేదిక నాయకులు తిప్పా బత్తుల గోవిందు, హేతువాది బండారు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పేదల పక్షపాతి వైసిపి ప్రభుత్వం: ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

ప్రజాశక్తి-నరసరావుపేట

లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

వైసిపి ప్రభుత్వం పేదల పక్షపాతి అని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. స్థానిక ప్రకాష్ నగర్ లోని భువన చంద్ర టౌన్ హాల్లో బుధవారం వైఎస్సార్ పెన్షన్ వారోత్సవాలలో ఆయన పాల్గొన్నారు. నూతన లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఈ నూతన సంవత్సరంలో సామాజిక పింఛన్ రూ,2,750 చేశామని, అర్హులైన ప్రతి ఒక్కరికి సామాజిక పింఛన్లు అందజేస్తున్నామన్నారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యం తో నాడు-నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చామన్నారు. కార్యక్రమంలో ఎంపిపి ఎం.శ్రీనివాసరావు, జడ్పిటిసి పి. చిట్టిబాబు,రొంపిచర్ల ఎంపిపి జి.వెంకట్రావు, రొంపిచర్ల మండల కన్వీనర్ పచ్చవ రవీంద్రబాబు, రమణారెడ్డి, ఖాజా, వేముల శివ, ఎంపిటిసిలు, సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

ధాన్యం సేకరణ లక్ష్యం భారీగా కుదింపు

(మొదటి పేజీ తరువాయి)

బియ్యం ఉత్పత్తి వస్తుందని అంచనా వేస్తున్నారు. అయితే ఈ ఏడాది గుంటూరు జిల్లాలో కేవలం 37 వేల మెట్రిక్ టన్నులు, పల్నాడు జిల్లాలో 61 వేల మెట్రిక్ టన్నులను లక్ష్యంగా ప్రభుత్వం నిర్ధేశించింది. అయితే సేకరించిన బియ్యాన్ని పౌరసరఫరాల శాఖ రేషన్ దుకాణాలు, ఎమ్‌డియు వాహనాల ద్వారా బియ్యం కార్డులకు సరఫరా చేయాల్సి ఉంది. ప్రతి నెలా 20 వేల టన్నులు అవసరం కాగా ఏటా 2.40 లక్షల టన్నుల బియ్యం అవసరం ఉంది. రెండు జిల్లాల మీద కలిపి 98 వేల టన్నుల బియ్యం సేకరించనున్నారు. రెండు జిల్లాల నుంచి 9 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి వస్తుందని అంచనా వేయగా మొత్తం ఉత్పత్తిలో ఆర్‌బికేల ద్వారా పౌరసరఫరాల శాఖ సేకరించేది కేవలం 98 వేల టన్నులు మాత్రమేనని అధికార వర్గాలు తెలిపాయి. గతేడాది ఖరీఫ్‌లో ఉమ్మడి జిల్లాలో 3.25 లక్షల టన్నులు సేకరించిన అధికారులు ఈ ఏడాది కనీసం 2.50 లక్షల టన్నులైనా సేకరించాల్సి ఉంది. కానీ భారీగా లక్ష్యం తగ్గించారు. అంతేగాకుండా 1.70 లక్షల ఎకరాల్లో వరిసాగు చేయగా గుంటూరు జిల్లా పరిధిలో 37 మెట్రిక్ టన్నుల లక్ష్యం నిర్ధారించడం, పల్నాడు జిల్లాలో 1.12 లక్షల ఎకరాల్లోనే వరి సాగు చేయగా 61 లక్షల టన్నుల లక్ష్యంగా నిర్ధారించడం గమనార్హం. తక్కువ విస్తీర్ణం ఉన్న చోట ఎక్కువ లక్ష్యం, ఎక్కువ విస్తీర్ణం ఉన్న చోట తక్కువ లక్ష్యం నిర్ధారించారు. గుంటూరు జిల్లాలోని డెల్లా పరిధిలో పొన్నూరు, చేబ్రోలు, తెనాలి, కొల్లిపర, మంగళగిరి, తాడేపల్లి, పెదకాకాని, తాడికొండ మండలాల్లోనే వరి సాగు ఉంది. మిగతా మండలాల్లో మెట్ట పంటలు వేశారు. పొన్నూరు, చేబ్రోలు, కొల్లిపర, తెనాలిలోనే అత్యధికంగా వరి సాగు ఉండగా మిగతా నాలుగు మండలాల్లో పాక్షికంగా ఉందని అధికారులు చెబుతున్నారు. రెండు జిల్లాల పరిధిలో ఇప్పటి వరకు పౌరసరఫరాల శాఖ 15 వేల టన్నుల బియ్యం సేకరించినట్టు తెలిసింది. ప్రధానంగా తెలంగాణ నుంచి ఎక్కువ మంది వ్యాపారులు తెనాలి ప్రాంతానికి వచ్చి రైతుల నుంచి నేరుగా ధాన్యం కొనుగోలు చేసి వెళ్లారు. కనీస మద్దతు ధర ప్రకారం 75 కిలోల బస్తా రూ.1575 రావాల్సి ఉండగా రూ.1600 వరకు నగదు ఇచ్చి కొనుగోలు చేయడం వల్ల రైతులు వ్యాపారులకు నేరుగా విక్రయించుకుంటున్నారు.

జివో విడుదలకు టిడిపి నిరసన

ప్రజాశక్తి-తెనాలి: సభలు సమావేశాలు నిర్వహించొద్దంటూ కొత్తగా ప్రభుత్వం జీవో విడుదల చేసి ,దానిని అడ్డుపెట్టుకుని కుప్పంలో చంద్రబాబు సభను అడ్డుకోవడం దుర్మార్గమని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. బుధవారం స్థానిక రైల్వే స్టేషన్ వద్ద రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద టిడిపి శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైఖరి మార్చుకోకుంటే ప్రజలే బుద్ధి చెబుతారని రాజా అన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న దేగల ప్రభాకర్

మృతుల కుటుంబాలకు టిడిపి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరులో నిర్వహించిన జనతా వస్త్రాలు, చంద్రన్న సంక్రాంతి కానుక పంపిణీలో జరిగిన తొక్కిసలాటలో మృతి చెందిన బాధిత కుటుంబాలకు టిడిపి నగర అధ్యక్షులు దేగల ప్రభాకర్ బుధవారం ఒక్కొక్కరికి రూ.లక్ష ఆర్థిక సాయం అందించారు. పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి కోవెలమూడి నానితో కలిసి ప్రభాకర్ ముగ్గురు మృతుల కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చారు. మృతుల చిత్రపటాల వద్ద నివాళులర్పించారు. టిడిపి అన్ని విధాలుగా మీ కుటుంబ సభ్యులకు అండగా ఉంటుందని అన్నారు.టిడిపి నాయకులు ఎం. రాజేష్, కె.హనుమంతరావు, లాం వర్ధనరావు, జి. పెద్దబ్బాయి, యాకోబు, దాసరి రమణ, సింగంశెట్టి వీరయ్య, చౌదరి శ్రీను, జి. రమేష్, షాహిద్ బాబు, నవమి, ప్రమీల, మీనాక్షి, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

'ఆంక్షలతో యువశక్తిని ఆపలేరు'

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రభుత్వ ఆంక్షలతో యువ శక్తిని ఆపలేరని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు లు అన్నారు. బుధవారం స్థానిక జనసేన కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో. శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో తమ పార్టీ నిర్వహించనున్న 'యువశక్తి' కార్యక్రమాన్ని తలపెడితే ఈ కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు ఆంక్షలతో జీవోలు తెస్తున్నారని విమర్శించారు. ఆంక్షలతో యువశక్తిని ఆపలేరని అన్నారు. రణస్థలంలో జరగనున్న యువశక్తి పోస్టర్ ఆవిష్కరించారు. జనసేన నాయకులు పాల్గొన్నారు.

మిర్చి నిల్వలు

బ్యాగులు

మిర్చి దిగుమతి	:	41,940
మిర్చి ఎగుమతి	:	40,183
మిర్చి నిల్వ	:	13,315

మిర్చి ధరలు

రూపాయలలో

334	9000 - 27000
నెం.5	15000 - 24000
273	16000 - 23000
341	10000 - 26000
4884	10000 - 20000
నాన్ ఎసి	
తేజ	9500 - 23000
బడిగె	12000 - 27000
దేవనూరు డీలక్స్	10500 - 27000
తాలుకాయలు	4,200 - 13,500
ఎసి	
334	10000 - 22000
341	13000 - 23000
తేజ	9000 - 21000
బడిగె	13000 - 26000
తాలుకాయలు	5,500 - 12,000

భార్యను హతమార్చిన భర్త అరెస్టు

ప్రజాశక్తి-మాచర్ల : అనుమానంతో భార్యను బండరాయితో మోది హత్య చేసిన సంఘటనలో భర్తను అరెస్టు చేసినట్లు అర్బన్ సిఐ బాలకృష్ణ తెలిపారు.బుధవారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సిఐ మాట్లాడుతూ నెహ్రూనగర్‌లోని వలిబోయిన లక్ష్మయ్య అతని భార్య రామాంజమ్మ(25)పై గత రెండు ఏళ్లుగా అనుమానం పెంచుకున్నాడు. తరుచుగా వారి మధ్య గొడవలు అవుతూ ఉండేవని సిఐ వివరించారు. 10 రోజుల క్రితం జరిగిన ఘర్షణ నేపధ్యంలో ఇరువురు వారి తల్లి,తండ్రుల ఇళ్లకు వెళ్ళిపోయారు. ఆ సమయంలో లక్ష్మయ్య తన భార్యను చంపుతానని శపథం చేసినట్లు వివరించారు. గత నెల 31వ తేదిన 31వ వార్డులో చర్చి పాస్టర్ చీరలు పంచుతున్నట్లు తెలుసుకున్న రామాంజమ్మ అక్కడికి వెళ్ళింది. సమాచారం తెలుసుకున్న లక్ష్మయ్య అక్కడకు వెళ్లి రామాంజమ్మపై బండరాయితో దాడి చేసి తల, గొంతుపై మోదడంతో ఆమె తీవ్రంగా గాయపడింది. స్థానికులు గాయపడిన రామాంజమ్మను ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించినట్లు సిఐ తెలిపారు. సంఘటనపై కేసు నమోదు చేసి విచారించి, కొత్తపల్లి జంక్షన్‌లో ఉన్న నిందితుడు లక్ష్మయ్యను అరెస్టు చేసినట్లు తెలిపారు. రిమాండ్ నిమిత్తం కోర్టుకు హాజరుపర్చనున్నట్లు సిఐ బాలకృష్ణ తెలిపారు. సమావేశంలో అర్బన్ ఎస్.ఐలు అరుణ, సౌందర్‌రాజన్ సిబ్బంది పాల్గొన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న సిఐ బాలకృష్ణ

ఆదాయం లెక్కిస్తున్న సిబ్బంది

నరసింహుని హుండీల లెక్కింపు

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం ఆవరణలో బుధవారం స్వామివారి హుండీల లెక్కింపు కార్యక్రమం జరిగింది. ఈ నెల1, 2వ తేదీలలో ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని యాత్రికులు స్వామి హుండీలలో సమర్పించిన కానుకల లెక్కింపు ప్రారంభించారు. దిగువ సన్నిధిలోని శ్రీ స్వామివారి, అమ్మవారి హుండీలు, ఎగువ సన్నిధిలోని శ్రీ పానకాల స్వామి వారి హుండీలు, ఘాట్ రోడ్‌లోని శ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వారి హుండీలతోపాటు ప్రత్యేకంగా క్షాత్‌తో ఏర్పాటు చేసిన హుండీలలో సందర్శకులు సమర్పించిన కానుకలను లెక్కించారు. గుంటూరుకి చెందిన శ్రీ దుర్గా దత్త సాయి సేవా సమితికి చెందిన సుమారు 80 మంది ప్రతినిధులు హుండీల లెక్కింపులో పాల్గొన్నారు. దేవస్థాన కార్యనిర్వాహణాధికారి అన్నపురెడ్డి రామకోటిరెడ్డి పర్యవేక్షించారు.

ముక్కోటి ఆదాయం రూ.22.58లక్షలు

ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంకు రూ.22,58,831 లక్షల ఆదాయం వచ్చింది. ఎగువ దిగువ, సన్నిధి,క్షాత్, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం అన్నదాన కార్యక్రమానికి బుధవారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం దిగువ సన్నిధిలో జరిగింది. విదేశీ కరెన్సీ అమెరికన్ డాలర్ 113, సింగపూరు డాలర్ రెండు, నేపాల్ రుపీస్ 40, సౌదీ అరేబియా రిమూవ్స్ రెండు, 5.850 మిల్లీగ్రాములు బంగారం, 67, 800 గ్రాములు వెండి వచ్చినట్లుగా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ ఎం వెంకటేశ్వర్లు తెలిపారు.

విద్యార్థి మృతి కారకులకు ఏడేళ్ల జైలు, జరిమానా

ప్రజాశక్తి-తాడేపల్లి: ఇంటర్ చదువుతున్న ఓ విద్యార్థిని బెదిరించి అతని మృతికి కారకులైన ఇరువురికి ఏడేళ్ల జైలు, రూ. 1000 జరిమాన విధిస్తూ మంగళగిరి అసిస్టెంట్ సెషన్స్ జడ్జి డి. శేషయ్య బుధవారం తీర్పునిచ్చారు. ప్రొసిక్యూషన్ నిర్వహించిన అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రేటూరి కిషోర్ తెలిపిన వివరాల ప్రకారం కెఎల్‌రావు కాలనీకి చెందిన గురవయ్య కుమారుడు మృతిపై తాడేపల్లి పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేయగా ఎస్ఐ భార్గవ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారన్నారు. ఫిర్యాదు ప్రకారం గురవయ్యకు ఒక అమ్మాయి హేమలత, అబ్బాయి సాయి ఉన్నారు. సాయి 29-1-2021 న కాలేజ్ నుండి ఇంటికి వచ్చి అదే రోజు ఆత్మహత్య చేసుకున్నాడు. ఇటీవల మంగళగిరి అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కోర్టులో విచారణ కోరగా పోలీసులు నలుగురిపై కేసు నమోదు చేయగా ఉండవల్లి కి చెందిన గోపిశెట్టి దుర్గా తరుణ్‌కుమార్, సీతానగరంకు చెందిన మేచర్ల అభిషేక్‌పై కేసు విచారణ జరిగింది. ఇరువురి నిందితులపై నేరం రుజువు కావడంతో ఒక్కొక్కరికి 7ఏళ్ళ జైలు, రూ. 1000 జరిమానా విధిస్తూ న్యాయమూర్తి శేషయ్య తీర్పునిచ్చారు.

వివాదాస్పద నిర్మాణాల పరిశీలన

ప్రజాశక్తి -దుగ్గిరాల

దుగ్గిరాల గ్రామంలో ప్రభుత్వం నిర్మాణం చేపట్టిన వివాదాస్పద కట్టడాన్ని పరిశీలించేందుకు బుధవారం వివిధ శాఖల అధికారులు పరిశీలనకు వచ్చారు. స్థానిక వ్యవసాయ మార్కెటింగ్ యార్డ్ ప్రక్కన గత సంవత్సరం నిర్మాణం చేపట్టిన సచివాలయ సముదాయం జలవనరుల శాఖ వారి స్థలంలో పంచాయతీరాజ్ శాఖ వారు ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మాణం చేపట్టారని దుగ్గిరాలకు చెందిన నన్నపాగ వెంకట్రావు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో ట్రీ బ్యునల్ ఆదేశాల మేరకు కట్టడాన్ని నిలిపివేశారు. ఫిబ్రవరి నెలలో అధికారులు ట్రిబ్యునల్ కోర్టుకు హాజరు కావలసి ఉండగా ఇక్కడి పరిస్థితి పరిశీలించేందుకు తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, జలవనరుల శాఖ ఎస్ఈబి ఉమామహేశ్వరరావు, పంచాయితీ రాజ్ ఎస్ఈ బ్రహ్మయ్య తదితరులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కే మల్లీశ్వరి గ్రామ సర్పంచ్ మేఘావత్ కుషిబాయి, మెఘావత్ వెంకటేశ్వర నాయక్, గాలం ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న టిడిపి నాయకులు

15వ తేదీ నుంచి క్రికెట్ టోర్నమెంట్

ప్రజాశక్తి - మంగళగిరి: ఈనెల 15వ తేదీ నుంచి 23వతేదీ వరకు క్రికెట్ టోర్నమెంట్‌లు నిర్వహిస్తున్నట్లు టిడిపి నాయకులు తెలిపారు. బుధవారం నియోజక వర్గ టిడిపి కార్యాలయంలో క్రికెట్ టోర్నమెంట్ పోస్టరును ఆవిష్కరించారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఈనెల 23వ తేదీన పుట్టినరోజు సందర్భంగా మంగళగిరి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని చెప్పారు. పోటీలో పాల్గొనే క్రికెట్ క్రీడాకారులు ఈనెల 12వ తేదీలోపు తమ టీమ్ పేర్లను రిజిస్టర్ చేసుకోవాలని టిడిపి నాయకులు కోరారు. మొదటి బహుమతి రూ.1లక్ష , రెండో బహుమతి రూ.50 వేలు, మూడో బహుమతి రూ.25 వేలను గెలిచిన విజేతలకు అందజేస్తామన్నారు. ఎంట్రీ ఫీజు లేదని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు టీ జానకి దేవి, పి శ్రీనివాసరావు, డి రాజు, షేక్ రియాజ్, గోవాడ దుర్గారావు, గోశాల రాఘవ, కే అంకమ్మరావు పాల్గొన్నారు.

దస్తావేజు నెం: 6824/2003 లింకు డాక్యుమెంట్స్ ఒరిజినల్, పోయినవి.

గుంటూరు జిల్లా, తాడేపల్లి మండలం, తాడేపలి టౌన్, డోర్ నెం:12-468/2/1బి 206, కౌసిక్ ఆధిత్య అపార్టుమెంట్స్ నివాసి అయిన బాలిశెట్టి మదన మోహన్ గారి భార్య అయిన ఏలుగు బంటి వెంకట కళ్యాణి గారి ద్వారా సంజాయిషీ పొందిన పిమ్మట యావన్మందికి తెలియజేయునది ఏమనగా !

నా క్లయింట్ ఏలుగుబంటి వెంకట కళ్యాణి గారు భర్త బాలిశెట్టి మదనమోహన్ ది. 06-12-2022 తేదిన ఉదయం తాడేపల్లి వారి ఇంటి నుండి కాలినడక తో బయలుదేరి తాడేపల్లి లో గల డి-మార్టు దగర గల జిరాక్సు షాపునకు జిరాక్స్ తీసుకొను నిమిత్తం అక్కడకు వెళ్ళిచూడగా నాక్లయింటు యొక్క బ్యాగ్‌లోని ఇంటి స్థలం ఒరిజినల్ లింకు డాక్యుమెంట్స్ పోయినవి, ఎంతవెతికినను దొరకలేదు. సదరు డాక్యుమెంట్ నెం: 6824/2003. ది.19-11-2003, యస్ ఆర్.ఓ మంగళగిరి నందు రిజిస్టరు కాబడిన డాక్యుమెంట్ పోయినది.

షెడ్యూలు:గుంటూరు డివిజన్, మంగళగిరి సబ్-డి యిలాకా, మంగళగిరి మునిసిపల్ ఏరియూలో చేరిన ఆత్మకూరు గ్రామం డి నెం: 145/1ఎ, 145/1బి, 145/1సి 145/1యల్, 145/1జీ.145/1ఎఫ్, 145/1హెచ్, 145/1ఐ, 145/1జె, 145/1ఇ, 145/1కె, 145/1డి అండ్ 146ర్లు తూర్పు: ప్లాట్ నెం:18రుకు స్థలం హద్దులు, దక్షిణం:ప్లాట్ నెం:17రు హద్దులు, పడమర:మాచే విదలబడిన అ. 40లు వెడల్పు గల రోడ్డు హద్దు, ఉత్తరం: ప్లాట్ నెం:19రు స్థలం హద్దు ఈ హద్దుల మధ్య చ.గ 204లు లేక చ.మీ 171.30ర్లు నివేశన ఖాళీస్థలం విక్రయం. కావున సదరు లింక్ డాక్యుమెంట్ ఎవరికైన నీ దొరికినచో ఈక్రింది అడ్రసునకు తెలియపరచగలరు అట్లు కానీ పక్షములో ఎవరైన ఏవిధమైన అన్యాక్రాంతము చేసినచో మేము తీసుకొను చట్టా రిత్యా తగు చర్యలకు మీరే భాధ్యులగుదురు.

బుల్లా రమేష్‌బాబు బి.కాం ఎల్.ఎల్.బి
అడ్వకేటు,అండ్ నోటరి గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్
డోర్ నెం: 5-517, రాజీవ్ సెంటర్, మంగళగిరి
గుంటూరు జిల్లా, సెల్ : 9394076578

ఇంటి స్థలం లింకు డాక్యుమెంట్ పోయినది.

గుంటూరు జిల్లా, మేడికొండూరు మండలం, పేరేచర్ల గ్రామ పరిధిలోని జోగిపర్తి సులోచన రాణి, కొప్పురావూరి నాగమల్లేశ్వరరావు లకు చెందిన సర్వేనెంబర్ 437/3 బి, 437/1, ఇంటి స్థలం 265 చదరపు గజాల లింక్ డాక్యుమెంట్ నెంబర్ 9270/2015 పోయినది. డిసెంబర్ 8వ తారీఖున ఫిరంగిపురం రిజిస్టర్ ఆఫీస్ వద్ద జారి పడిపోయినది. దొరికిన వారు క్రింది అడ్రస్ లో సంప్రదించగలరు.

వై.సాంబశివరావు,
పేరేచర్ల,
సెల్ :9032042126

IN THE COURT OF THE PRL JUNIOR CIVIL JUDGE TENALI
O.S 825/2022

Between:
Jogunta Kesava Rao ...Plaintiff/Petitioner
VS
Talluri Varakumari and others
...Defendant/Respondent
D2-Talluri Chadraya, S/o Late Jacharaiah, age 36, D.No.20.36-21/1, Library Road, Chinaravuru, Tenali, Guntur Dist.
D5-Talluri Ravi Teja, S/o Late Jacharaiah, age 30, D.No.20.36-21/1, Library Road, Chinaravuru, Tenali, Guntur Dist.

పేపరు ప్రకటన

పై నెంబరు దావాలో O.S 825/2022లో D2, D5 లకు ఎన్నిసార్లు కోర్టు ద్వారా, పోస్టు ద్వారా సమనులు తీసుకొనందున D2, D5 లకు పేపరు ప్రకటన ద్వారా సమనులు పంపుచున్నాము. కావున ది.06-01-2023న ఉదయం 10-30 గంటలకు మీరు స్వయముగా గాని అడ్వకేట్ గారి ద్వారా గాని కోర్టుకు హజరయి ఆక్షేపణలు తెలియజేయవలెను. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించుదరని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

తెనాలి,
ది.30-12-2022
వాయిదా:06-01-2023

ఇట్లు
డి.విజయ్ కుమార్,
అడ్వకేట్,
తెనాలి.

నోటీసు

మహారాజశ్రీ గౌరవ ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం:: అమరావతి
M.A.C.M.A. No: 169/2012

Between:
పిండి బాల నరసమ్మ మరియు ఇద్దరు. ....అప్పిలెంట్లు
మరియు
సి. హెచ్. శ్రీనివాసరావు మరియు ఇద్దరు. ...రెస్పాండెంట్లు

టు:
R-2: SK. మస్తాన్ బి, భర్త మస్తాన్‌వలి,నివాస ఇంటి నెం: 13-7-17/6, ఇస్లాంపేట, నరసరావుపేట, పల్నాడు జిల్లా.

పైనెంబరుM.A.C.M.A లోని అప్పీలెంట్లు మహారాజశ్రీ గుంటూరు మూడవ అదనపు జిల్లా జడ్జి గారు M.V.O.P.No:344/2010లో 1వ మరియు 3వ రెస్పాండెంట్‌ల పై కేసును కొట్టివేయుచూ ది:11-10-2011న ఇచ్చిన తీర్పును సవాలు చేయుచు పై నెంబరు M.A.C.M.Aను దాఖలు చేసియున్నారు. సదరు M.A.C.M.Aలో రెండవ రెస్పాండెంట్ అయిన మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాల యాపన చేయుచున్నందున మీకు ఈ వార్త పత్రిక ద్వారా నోటీసులు జారీ చేయమని గౌరవ ఉన్నత న్యాయస్థానం వారు పై నెంబరు M.A.C.M.Aని **ది:06-01-2023**నకు వాయిదా వేసి ఉన్నారు. సదరు వాయిదా రోజున **ఉ॥గం॥10:30ని॥**లకు మీరు స్వయంగా గాని లేదా మీ తరుపు లాయర్ గారి ద్వారా గాని పై తెలిపిన ఉన్నత న్యాయస్థానం వారి ఎదుట హాజరై మీకు గల అక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున శ్రీకోర్టు వారిచే తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(శ్రీకోర్టువారిఉత్తర్వులప్రకారం)
వాయిదాతేది:06-01-2023

తెలప్రోలు శ్రీచరణ్,
అప్పీలెంట్స్ తరపుకౌన్సిల్/అడ్వకేట్, గుంటూరు.

దావా సమను

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT:: BAPATLA.
O.S.No.12 OF 2021

BETWEEN:
Nakka Sudheer Kumar ...PLAINTIFF.
VERSUS.
1.Velicharla Ashok Kumar,
2. Challapalli Navatha,
3. Challapalli Udaya Lakshmi
...DEFENDANTS.

To,
D1) Velicharla Ashok Kumar,
son of Sarvottama Rao, resident of
H.No.12-9-49, Ward No. 12,
Mahatma Phule, North Street, Nidubrolu,
Ponnur Mandal - 522124.

ఈ నెంబరు దావాలో వాది అయిన నక్కా సుధీర్ కుమార్ ప్రతివాదులపై దావా పరిహారం కోరుతూ దావా దాఖలు చేసి యున్నారు. సదరు దావాలో 1వ ప్రతివాది అయిన వెలిచర్ల అశోక్ కుమార్, తండ్రి సర్వోత్తమ రావు అను వారికి దావా సమనులు జారీ చేయు నిమిత్తం.08-02-2023 కు వాయిదా వేసి యున్నారు. మీరు వాయిదా రోజు ఉదయం 10.30 గంటలకు శ్రీ కోర్టు వారి ఎదుట స్వయముగా కానీ, లేదా ప్లీడరు గారి ద్వారా కాని కోర్టుకు హాజరు అయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల మిమ్ములను exparty చేసి పరోక్షముగా తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
వాయిదాతేది: 08-02-2023.

వాది తరపు అడ్వకేటు,
C. Prem Chand,
Advocate, Bapatla,
Cell No. 7989330046.

సిపిఎం రాజుపాలెం మండల కార్యదర్శిగా మెట్టు పిచ్చిరెడ్డి

ప్రజాశక్తి - రాజుపాలెం

సిపిఎం రాజుపాలెం మండల కార్యదర్శిగా మెట్టు పిచ్చిరెడ్డి ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ మండల విస్తృత సమావేశం స్థానిక కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎ.లక్ష్మీశ్వరరెడ్డి మాట్లాడుతూ రైతులకు, అన్ని వర్గాల ప్రజలకు నష్టదాయకమైన కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఏప్రిల్ 5వ తేదీన నిర్వహించే చలో అసెంబ్లీని జయప్రదం చేయాలని కోరారు. వ్యవసాయాన్ని కార్పొరేట్లకు అప్పజెప్పేందుకు మోడీ ప్రభుత్వం పూనుకుందని, దీన్ని ప్రతిఘటించేందుకు నిర్వహించే అన్ని ఉద్యమాల్లోనూ ప్రజలు, రైతులు భాగస్వామ్యం కావాలని కోరారు. సమావేశంలో నాయకులు ఎస్.దుర్గాబాయి తదితరులు పాల్గొన్నారు.

మాచర్ల మార్కెట్‌యార్డు చైర్మన్‌గా తాడి వెంకటేశ్వరరెడ్డి

ప్రజాశక్తి - మాచర్ల : మాచర్ల మార్కెట్‌యార్డు నూతన చైర్మన్‌గా తాడి వెంకటేశ్వరరెడ్డి, వైస్ చైర్మన్‌గా కొత్తమాసు పాండురంగా రావును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. కమిటీ గౌరవ అధ్యక్షులుగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, సభ్యులుగా గోళ్ల బాలజనార్ధనరెడ్డి, ఆత్మకూరి నారాయణ, మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి ఉన్నారు. తమకు పదవులు రావడానికి సహకరించిన ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైసిపి రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డికి నూతన చైర్మన్, వైస్ చైర్మన్, సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో పదవీ ప్రమాణ స్వీకారం ఉంటుందని చైర్మన్ వెంకటేశ్వరరెడ్డి వివరించారు. చైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి గతంలోనూ మార్కెట్‌యార్డ్ చైర్మన్‌గా పని చేశారు. గతంలో కాంగ్రెస్‌లో ఉన్న ఆయన అనంతరం వైసిపిలో చేరారు. ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో సదరం క్యాంపులు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా : జిల్లాలోని ప్రభుత్వ వైద్యశాలల్లో సదరం క్యాంపులు నిర్వహిస్తున్నట్లు విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఏడీ సువార్త బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నరసరా వుపేట ఆసుపత్రిలో మంగళ, శుక్రవారం, చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం, పెదకూరపాడు ఆసుపత్రిలో మంగళవారం, చిలకలూరిపేట ప్రభుత్వ వైద్యశా లలో బుధవారం, సత్తెనపల్లి ఆస్పత్రిలో శుక్రవారం, వినుకొండ ఆస్పత్రిలో మంగళవారం, గురజాల, మాచర్ల ఆసుపత్రిలో శుక్రవారం సదరం క్యాంపు నిర్వహిస్తామని వివరించారు. స్లాట్ నమోదు చేసుకున్న వారు ఆయా ప్రాంతాల్లోని ఆసుపత్రుల్లో జరిగే సదరం క్యాంపులకు హాజరుకావాలని, ప్రభుత్వ సెలవు దినాల్లో క్యాంపు ఉండదని పేర్కొన్నారు.

రీసర్వేను వేగవంతం చేయాలి

ప్రజాశక్తి - ముప్పాళ్ల : రీసర్వేను వేగవంతం చేయాలని తహశీల్దార్ భవానీ శంకర్ ఆదేశించారు. రెవెన్యూ సిబ్బందితో బుధవారం నిర్వహించిన సమీక్షలో తహశీల్దార్ మాట్లాడుతూ సర్వే సమయంలో భూమికి సంబంధించిన రైతులు అందుబాటులో ఉండేలా అవగాహన కల్పించాలన్నారు. యాజమాని చనిపోతే వారి కుటుంబసభ్యులు లీగల్ హెయిర్ ధ్రువపత్రాలు పొందాలన్నారు. భూ యాజమానికి భూమి వెబ్ ల్యాండ్‌లో ఉండే విధంగా చూసుకోవాలని, లేకుంటే సంబంధిత భూ హక్కు ధ్రువపత్రాలు తీసుకోవాలని చెప్పారు. సమావేశంలో డిటి లక్ష్మీ ప్రసాద్, ఆర్ఐ కపిల్‌దేవ్, విఆర్ఒలు పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమాలను అణగదొక్కేందుకే జీవో 1

- సత్తెనపల్లిలో టిడిపి, సిపిఎం నిరసనలు
- జీవో ప్రతులు దహనం చేసిన టిడిపి
- తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నాచేసి వినతిపత్రం ఇచ్చిన సిపిఎం
- జీవోను రద్దు చేసే వరకూ ఉద్యమిస్తామని హెచ్చరిక

జీవో ప్రతులను దహనం చేస్తున్న వైవి ఆంజనేయులు, టిడిపి శ్రేణులు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ప్రజా సమస్యలపై మాట్లాడే గొంతులను అణగదొక్కేందుకే జగన్మోహన్‌రెడ్డి జీవో 1ను తెచ్చారని సిపిఎం సీనియర్ నాయకులు గద్దె చలమయ్య అన్నారు. జీవోను ఉపసంహరించుకోవాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం నిరసన చేపట్టారు. చలమయ్య మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను, అన్యాయాన్ని, అవినీతిని ఎండగట్టేందుకు చేస్తున్న ప్రజా ఉద్యమాలను అణచివేసేందుకు వైసిపి ప్రభుత్వం యత్నిస్తోందని విమర్శించారు. రైతులు, కార్మికులు, ఉద్యోగుల కోర్కెలను ప్రభుత్వానికి నివేదించే హక్కునూ లాగేసుకుంటున్నారని, రాజ్యాంగం కల్పించిన భావప్రకటన స్వేచ్ఛను హరించేందుకే వైసిపి ప్రభుత్వం జీవో తెచ్చిందని మండిపడ్డారు. ఈ జీవోను ఉపసంహరించుకోకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్ కుమార్, పట్టణ కార్యదర్శి డి.విమల, ఐద్వా పట్టణ కార్యదర్శి జి.ఉమశ్రీ, సిపిఎం నాయకులు కె.శివదుర్గారావు, ఎ.వీరబ్రహ్మం, జి.బాలకృష్ణ, ఎం.నరసింహారావు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యానికి తూట్లు : వైవి ఆంజనేయులు

చంద్రబాబుకు వస్తున్న ప్రజాధరణను ఓర్చుకోలేక జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం సభలు, సమావేశాలు, రోడ్ షోలను నియంత్రిస్తూ చీకటి జీవో తెచ్చిందని, ఇది ప్రజాస్వామ్యానికి తూట్లు పొడవడమేనని మాజీ ఎమ్మెల్యే వైవి ఆంజనేయులు మండిపడ్డారు. జీవో 1ని ఉపసంహరించుకోవాలని కోరుతూ పట్టణంలోని తాలూకా సెంటర్లో వైవి ఆంజనేయులు ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు బుధవారం నిరసన చేపట్టాయి. ఈ సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వైవి ఆంజనేలయు పూలమాలలేసి నివాళులర్పించి విగ్రహానికి వినతిపత్రం ఇచ్చారు. అనంతరం జీవో ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ జీవోల ద్వారా ప్రతిపక్షాల గొంతు నొక్కాలని చూస్తున్నారన్నారు. చంద్రబాబు పర్యటనలకు వస్తున్న స్పందనను చూసి ప్రభుత్వం ఓర్వలేకపోతోందని, మరోవైపు లోకేశ్ పాదయాత్ర ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రభుత్వం నిరంకుశ జీవో తెచ్చిందని దుయ్యబట్టారు. వైసిపి ప్రభుత్వం పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, ఇది గమనించిన సిఎం భారీ రక్షణ మధ్య తిరుగుతున్నారని ఎద్దేవ చేశారు. ప్రతిపక్ష పార్టీల కార్యకలాపాలను నియంత్రించేందుకు, రోడ్‌షోలు, బహిరంగ సభలపై నిషేధానికి ప్రజాస్వామ్యంపై నమ్మకం లేని ముఖ్యమంత్రి ప్రయత్నిస్తున్నారని, అయినా లోకేశ్ పాదయాత్రను కట్టడి చేయలేరని అన్నారు. ఇలాంటి జీవోలు ప్రభుత్వంపై వ్యతిరేకతను మరింత పెంచుతుందని హెచ్చరించారు. ఈ దుష్టపాలనను అంతం చేయడానికి ప్రజాస్వామ్య వాదులంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు బి.వందనాదేవి, సిహెచ్.శ్రీనివాసరావు, ఎ.సాంబయ్య, బి.చంద్రశేఖర్, కె.రామకృష్ణ, ఎ.అమరేశ్వరరావు, బి.నాగేశ్వరరావు, పి.పెద్దిరాజు, జె.శ్రీను, పి.ఆంజనేయులు, రాజు, జి.అప్పారావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - నరసరావుపేట

జీవోఒకటి వలన ప్రజలు జీవించే హక్కును, భావ ప్రకటన స్వేచ్ఛను కోల్పోతారని పౌరహక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి చిలకా చంద్రశేఖర్ అన్నారు. ఈ జీవోను రద్దు చేయాలని కోరుతూ ఆర్‌డిఒ శేషిరెడ్డికి సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా చిలకా చంద్రశేఖర్ మాట్లాడుతూ 1861లో బ్రిటీష్ పాలకులు స్వాతంత్ర్య ఉద్యమాన్ని అణిచివేసేందుకు చేసిన చట్టాల్లో కొన్ని భాగాలు చేసి జీవో 30, 31 తీసుకువచ్చి ఈ చట్టాలను కూడా క్రమబద్ధీకరించి జీవో 1ని తెచ్చారన్నారు. ప్రజాస్వామ్య వ్యతిరేకమైన ఈ జీవోను రద్దు చేసేదాక పోరాడతామని చెప్పారు. కార్యక్రమంలో పిడిఎం రాష్ట్ర నాయకులు వై.వెంకటేశ్వర్లు, పౌర హక్కుల సంఘం జిల్లా సంయుక్త కార్యదర్శి ఎస్.చిన్నా, పిడిఎం నాయకులు ఎన్.రామారావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వినుకొండ

కుప్పంలో చంద్రబాబు నాయుడు పర్యటనను పోలీసులు అడ్డుకోవడం అప్రజాస్వామికమని టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు జీవీ ఆంజనేయులు తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వాన్ని ఛీ కొడుతూ ప్రజలు లక్షలాదిగా చంద్రబాబు పర్యటనలు, రోడ్‌షోలు, సభలకు తరలి వస్తున్నారని, ఇది ఓర్వలేని జగన్‌మోహన్‌రెడ్డి అప్రజాస్వామిక విధానాలను అవలంబిస్తున్నారని విమర్శించారు. జీవో 1 రాజ్యాంగ ఉల్లంఘనేనన్నారు. వైసిపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేకతలో కొట్టుకుపోవడం ఖాయమన్నారు.

ప్రజాశక్తి - చిలకలూరిపేట

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవో 1 దుర్మార్గపు ఆలోచనని మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు అన్నారు. ఈ మేరకు స్థానిక పండరిపురంలోని తన నివాసంలో బుధవారం మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు, లోకేశ్ పర్యటనలకు ప్రజలు అన్ని ప్రాంతాల్లోనూ బ్రహ్మరథం పడుతున్నారని, దీంతో ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో జగన్‌మోహన్‌రెడ్డి ఉన్నారని విమర్శించారు. ర్యాలీలు, ధర్నాలు నిర్వహించే హక్కు ప్రతిపక్ష పార్టీలకు, పౌరులకు రాజ్యాంగం కల్పించిన హక్కు అని అన్నారు. వీటిని అడ్డుకునే హక్కు ప్రభుత్వానికి లేదన్నారు. కందుకూరు, గుంటూరు ఘటనలను సాకుగా చూపి చంద్రబాబు పర్యటనలు, లోకేశ్ పాదయాత్రను అడ్డుకునేందుకు ప్రభుత్వం చేస్తున్న కుట్రలను ప్రజలు గమనిస్తూనే ఉన్నారని, వైసిపి ప్రభుత్వానికి ప్రజలు త్వరలోనే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. చీకటి జీవోను ఉపసంహరించుకోవాలని పుల్లారావు డిమాండ్ చేశారు.

బడుగు వికాసం కింద రుణాలివ్వండి

హెచ్‌డిఎఫ్‌సి బ్రాంచ్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ శివశంకర్

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

జగనన్న బడుగు వికాసం కార్యక్రమాల కింద లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేసి సహకరించాలని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ కోరారు. జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని ప్రకాష్‌నగర్‌లో హెచ్‌డిఎఫ్‌సి బ్రాంచ్‌ను కలెక్టర్ బుధవారం ప్రారంభించారు. పల్నాడు జిల్లా ఏర్పాటు తర్వాత ప్రకాష్ నగర్‌లో రెండో బ్రాంచ్‌ను ప్రారంభించడం సంతోషకరమన్నారు. జిల్లా యంత్రాంగం నుండి తమ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని చెప్పారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎ.శ్యాం ప్రసాద్, బ్యాంకు సర్కిల్ మేనేజర్ ముత్యం శంకర్, బ్రాంచ్ మేనేజర్ సుబ్బారావు, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం కాకాని గ్రామ పరిధిలో నూతనంగా నిర్మించిన స్వప్న ట్రేడర్స్‌ను కలెక్టర్ ప్రారంభించారు.

కోటప్పకొండలో స్టేజికి శంకుస్థాపన

కోటప్పకొండ కింద ఉన్న జలవిహార్ ప్రాంతంలోని యాంపీ థియేటర్ ఎదురుగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు వీలుగా దాతల సహకారంతో స్టేజి నిర్మాణానికి కలెక్టర్ శివశంకర్ బుధవారం శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం, టూరిజం అధికారి జాన్‌బెన్నీ, ఎపిడి బాలునాయక్, డ్వామ పీడీ జోసఫ్ కుమార్, తహశీల్దార్ రమణ నాయక్, కపిలవాయ విజయ్ కుమార్, మాజీ సర్పంచ్ ఈశ్వర్‌రెడ్డి, డాక్టర్ కృష్ణకాంత్ పాల్గొన్నారు.

పొదిల రత్తయ్యకు జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు నివాళి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ఎన్ఆర్ఐ పొదిల ప్రసాద్ తండ్రి పొదిల రత్తయ్య సంస్మరణ కార్యక్రమం మండలంలోని ఫణిదంలో బుధవారం నిర్వహించారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు హాజరై రత్తయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఫణిదం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై న్యాయమూర్తికి వైద్యులు వివరించారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఐ పొదిల ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

చీకటి జీవో ఉపసంహరించుకునే వరకూ పోరాటం

తాడేపల్లి నిరసనలో సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు - పలుచోట్లు జీవో కాపీలు దహనం

ప్రజాశక్తి-తాడేపల్లి

రాష్ట్ర ప్రభుత్వం బహిరంగ ప్రదేశాల్లో సభలు, సమావేశాలు జరగకూడదని తీసుకొచ్చిన చీకటి జిఒను ఉపసంహరించుకునే వరకు ఉద్యమం కొనసాగిస్తామని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జిఒ 1కి వ్యతిరేకంగా బుధవారం తాడేపల్లి మేకా అమరారెడ్డి భవన్ నుంచి బోస్ బొమ్మసెంటర్ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాశం రామారావు మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొచ్చిన చీకటి జీఒ ముఖ్యంగా పేదల కోసం, అట్టడుగు వర్గాల ప్రజల కోసం వారి సమస్యలను పాలకుల దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రజాస్వామ్యయుతంగా తెలిపే నిరసనలకు పెను విఘాతం కలిగిస్తుందని తెలిపారు. ప్రకాశం జిల్లా కందుకూరు, గుంటూరు జిల్లా కేంద్రంలో టిడిపి కార్యక్రమంలో జరిగిన సంఘటనలకు దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఈ జిఒ తీసుకురావడాన్ని ఆయన తప్పుబట్టారు. అనుకోకుండా జరిగిన ఈ సంఘటనలకు దృష్టిలో పెట్టుకుని ప్రజాస్వామ్యాన్ని కాలరాసే విధంగా జిఒలు తీసుకొస్తారా అని మండిపడ్డారు. దేశానికి స్వాతంత్రం రాక పూర్వం 1861లో బ్రిటీష్ ప్రభుత్వం భారతీయుల ఆందోళనలను అణచడానికి ఈ జిఒ తీసుకొచ్చిందని అన్నారు. ఒక వైపు ప్రపంచం కుగ్రామంగా మారి పురోగమిస్తున్న దశలో రెండు వందల ఏళ్ల నాటి చట్టాన్ని మళ్లీ తీసుకొస్తారా అని ప్రశ్నించారు. ఇటీవల ఉపాధ్యాయులు చేసిన భారీ ఆందోళన, వివిధ రంగాల అసంఘటిత రంగ కార్మికులు చేస్తున్న ఆందోళనలు ప్రభుత్వానికి కునుకు పట్టనీయకుండా చేస్తున్నాయన్నారు. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకునే రోడ్ల కూడళ్లలో సభలకు అనుమతి ఇవ్వమని చెప్పడం సరికాదన్నారు. ఒక విధంగా ఇది ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాడే వ్యక్తులు, శక్తులు నోరు నొక్కడమేనని చెప్పారు. దీనికి వ్యతిరేకంగా కలిసి వచ్చే శక్తులను కలుపుకుని ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా జిఒ ప్రతులను దహనం చేశారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు కొట్టె కరుణకరరావు, సిఐటియు పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, పిఎన్ఎం రాష్ట్ర బాధ్యులు గాదె

దుగ్గిరాలలో నిరసన

కుంచనపల్లిలో ప్రతులు దహనం

మంగళగిరిలో నిరసన

సుబ్బారెడ్డి, సుందరయ్య సేవా సమితి కన్వీనర్ గాదె సుబ్బారెడ్డి, నాయకులు పి.గిరిజ, ఎస్.ముత్యాలరావు, కె.బాబూరావు, భాస్కరరెడ్డి, కె.వెంకటయ్య, డి.గోపాల్‌రెడ్డి, దశరథరామిరెడ్డి, మేరి, వెంకన్న, సుంకన్న పాల్గొన్నారు.

జిఒను ఉపసంహరించుకోవాలి : టిడిపి

జిఒ 1ని తక్షణమే ఉపసంహరించుకోవాలని టిడిపి బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దానబోయిన సుందరరావు యాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

ప్రజాశక్తి - దుగ్గిరాల

ఆ ప్రజాస్వామికంగా ప్రభుత్వం చేపట్టిన జీవో నెంబర్ వన్ వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈమని అప్పారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రం దుగ్గిరాలలోని బోస్ బొమ్మ సెంటర్ వద్ద నిరసన కార్యక్రమంలో జీవో కాపీని దగ్ధం చేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి జెట్టి బాలరాజు, వల్లభనేని సాంబశివరావు, ఎన్ యోగేశ్వరరావు , ఎం నాగమల్లేశ్వరరావు జి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన జీవో నెంబర్ 1 ఉపసంహరించుకోవాలని, సిపిఎం సీనియర్ నాయకులు జొన్న శివశంకరరావు అన్నారు. బుధవారం ఎమ్ టి ఎమ్ సి పరిధి కుంచనపల్లి లో సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ వన్ ప్రతులను నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా శివశంకరరావు మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు. ప్రజాస్వామ్య దేశంలో రాజకీయ పార్టీల స్వేచ్ఛను హరించేందుకు వైసీపీ ప్రభుత్వం పూనుకుందని ఆయన ఎద్దేవా చేశారు. పోరాడి సాధించుకున్న పౌర హక్కులను కాలరాసే విధంగా జీవోలు అమలు చేయడం దుర్మార్గమన్నారు.వెంటనే జీవో నెంబర్ వన్ ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. రాజ్యాంగానికి విరుద్ధంగా వైసిపి ప్రభుత్వం వ్యవహరిస్తుందని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడానికి ప్రజాతంత్ర వాదులందరూ కలిసి రావాలని, సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో సిపిఎం కుంచనపల్లి గ్రామ శాఖ కార్యదర్శి అమ్మిశెట్టి రంగారావు, బిరుదు గడ్డ మోషే, అమ్మిశెట్టి కైదులరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -మంగళగిరి

రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన జీవో నెంబర్ 1ని రద్దు చేయాలని కోరుతూ సిపిఎం మంగళగిరి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పాత బస్టాండు వద్ద నిరసన తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి వై కమలాకర్ సిపిఎం సీనియర్ నాయకులు జె వి రాఘవులు, పి బాలకష్ణ, సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు చలపతిరావు, శివ భావన్నారాయణ,ఏడుకొండలు, ఎస్ వెంకటేష్, ఎం బాలాజీ, నాయకులు జానీ భాష, చైతన్య, గంజి వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

గుంటూరులో టిడిపి నిరసన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వైసిపి ప్రభుత్వం తీసుకొచ్చిన నల్ల జీవోలపై గుంటూరు పశ్చిమ టిడిపి నాయకులు బుధవారం సాయంత్రం గుంటూరులోని అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అలాగే కుప్పంలో చంద్రబాబు పర్యటనను అడ్డుకుంటున్న ప్రభుత్వ వైఖరికి నిరసనకు పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర(నాని) ఆధ్వర్యంలో ప్రభుత్వ జీ.వో కాపీలను తగులుపెట్టి బారి నిరసన తెలిపారు. జగన్ రెడ్డి ప్రభుత్వం ప్రజా స్వామ్య విలువలకు తిలోదకాలు ఇచ్చి ప్రతిపక్షాలు అణిచివేతకు గురి చేస్తున్న విధానాన్ని నిరసిస్తూ ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా తెచ్చిన జీవో నెంబర్ 1 ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నల్ల బ్యాడ్జీలతో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్, తెలుగు యువత జిల్లా అధ్యక్షులు రావిపాటి సాయికృష్ణ, రాష్ట్ర కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

టిడిపి ఆందోళనపై రాళ్ల దాడి

ఎమ్మెల్యే ఆర్కే అనుచరుల పనేనని టిడిపి నేతల ఆరోపణ

ప్రజాశక్తి - మంగళగిరి

రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నిరంకుశ జీవో నంబరు 1 వ్యతిరేకంగా బుధవారం రాత్రి పాత మంగళగిరి అంబేద్కర్ విగ్రహం వద్ద టిడిపి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి జీవో కాపీలను దగ్ధం చేశారు. ఈ సమయంలో నిరసన తెలియజేసే వారిపై రాళ్లదాడి జరిగింది. కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆళ్ల రామకష్ణారెడ్డి తన అనుచరులతో రాళ్ల దాడి చేయించడం దారుణమైన అన్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా జగన్ ఓడిపోవడం ఖాయమని అన్నారు. కుప్పంలో చంద్రబాబు పర్యటన అడ్డుకోవడం అ ప్రజాస్వామ్యమని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు టీ జానకి దేవి, డి రాజు, కే అంకమ్మరావు, గోవాడ దుర్గారావు, నూతక్కి మోహన్ రావు, గోశాల రాఘవ తదితరులు పాల్గొన్నారు. సిపిఐ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ సెంటర్లో నిరసన కార్యక్రమాలు జరిగింది. సిపిఐ నాయకులు చిన్ని తిరుపతయ్య, జాలాది జాన్ బాబు, నందం బ్రహ్మేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బందితో కమిషనర్

117వ సచివాలయాన్ని సందర్శించిన కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

ప్రభుత్వ సేవలు సమగ్రంగా, సత్వరంగా ప్రజలకు అందించటానికి ముఖ్యమంత్రి వార్డు సచివాలయ వ్యవస్థ అందుబాటులోకి తెచ్చారని, అందుకు తగిన విధంగా కార్యదర్శులు సమన్వయంతో విధులు నిర్వహించాలని నగర కమిషనరు కీర్తి చేకూరి తెలిపారు. బుధవారం కమిషనరు కుందుల రోడ్డులోని 117 వార్డు సచివాలయాన్ని పరిశీలించి, కార్యదర్శులతో మాట్లాడారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించటానికి కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలన్నారు. సచివాలయ పరిసరాలను పచ్చదనంతో ఆహ్లాదంగా, పరిశుభ్రంగా ఉంచుతున్నారని అభినందించారు.

వేమన శతకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి తదితరులు

ప్రతిధ్వనించే ప్రజాకవి వేమన

ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

తెలుగువారి గుండెల్లో నిరంతరం ప్రతిధ్వనించే ప్రజాకవి వేమన అని శాసనమండలి సభ్యులు లేళ్ళ అప్పిరెడ్డి కీర్తించారు. 500 సంవత్సరాలు గడిచిపోయినా కూడా మన నాలుకల మీద నాట్యమాడుతున్న ఆయన పద్యాలే అందుకు సజీవ సాక్ష్యాలని ఆయన పేర్కొన్నారు. అనేక రూపాల్లో కొనసాగుతున్న సమాజపు అవలక్షణాలను అవలీలగా చీల్చి చెండాడిన వేమన పద్యాలు అనితర సాధ్యాలని ఆయన కితాబిచ్చారు. శ్రీ బాల భారతి వ్యవస్థాపక అధ్యక్షుడు యర్రం సాంబిరెడ్డి సేకరించి విశ్వదాభిరామ వినురవేమ పేరిట పుస్తకీకరించిన వేమన పద్య రత్నావళిని ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి ఆవిష్కరించారు. బుధవారం బందావన్‌గార్డెన్స్‌లోని తన క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ మనిషి మనిషిగా జీవించే విధంగా మనుషులందరినీ తట్టి మేల్కొలపడానికి అక్షరాన్ని అణ్వాయుధంగా... పద్యాన్ని పాశుపతాస్త్రంలా మలిచిన వేమన పద్య రత్నావళి ఎంతగానో దోహదపడుతుందని ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి స్పష్టం చేశారు. యర్రం సాంబిరెడ్డి ంటూరు కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాద్, ఏసీ కళాశాల ప్రిన్సిపాల్ కొమ్మాలపాటి మోజెస్ తదితరులు పాల్గొన్నారు.

మిర్చి, పత్తి రైతుల్ని ఆదుకోవాలి

ప్రజాశక్తి-గుంటూరు

మిర్చి, పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.అజయ్‌కుమార్ కోరారు. బుధవారం తాడికొండ మండలంలోని బండారు పల్లి, గరికపాడు, సిరిపురం గ్రామాల్లో దెబ్బతిన్న మిర్చి, పత్తి పైర్లను రైతు సంఘం నాయకుల బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా అజయ్ కుమార్ మాట్లాడుతూ వాతావరణ పరిస్థితులు అనుకూలించక, రకరకాల వైరస్‌లను తట్టుకోలేని విత్తనాల వల్ల మిర్చి, పత్తి రైతులు భారీగా నష్టపోయారన్నారు. మిర్చి పంటకు లక్ష రూపాయల వరకూ పెట్టుబడిన పెట్టిన తర్వాత కాయదశలో ఎదుగు దల లేక పూర్తిగా దెబ్బతింటుందన్నారు. అదే విధంగా రూ.40వేల వరకూ పెట్టుబడి పెట్టిన పత్తిపంట కూడా ఎదుగుదల లేక రైతులు నష్టపోయారన్నారు. రెండో పంట వేయటానికి కూడా రైతులకు ధైర్యం చాలట్లేదన్నారు. గత నాలుగు సంవత్సరాల నుండి మిర్చి పంటకు తామరపువ్వు, పత్తి

పత్తి పొలాన్ని పరిశీలిస్తున్న కె అజయ్ కుమార్ తదితరులు

పైరుకు గులాబీ రంగు పురుగులాంటి వైరస్‌లతో సాగు రైతులు నష్టాలతో అప్పుల పాలవుతున్నారన్నారు. రైతు భరోసా కేంద్రాలు రైతులకు ఉపయోగపడట్లేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా అన్ని పంటలను శాస్త్రవేత్తల ద్వారా ఎప్పటికప్పుడు పరిశీలించి, రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి కనగాల పూర్ణచంద్రరావు, జిల్లా కమిటీ సభ్యులు చింతల భాస్కర్‌రావు, ఇమ్మడి రామారావు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

10వ తేదీ నుంచి షటిల్ పోటీలు

ప్రజాశక్తి-తెనాలి: రూరల్ గ్రామం కొలకలూరు రెసిడెన్షియల్ ఉన్నత పాఠశాల ఆవరణలోని ఔట్‌డోర్ కోర్టులో ఈనెల 10 నుంచి 14 వరకూ నాలుగు జిల్లాల స్థాయి (నాన్ మెడలిస్ట్సు) షటిల్ బ్యాట్మింటన్ టోర్నమెంట్‌ను కొత్త ఐజక్‌శ్యామ్ భ్యాట్మింటన్ అసోసియేషన (కిస్బా) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు అధ్యక్ష కార్యదర్శులు టి.రవీంద్రబాబు, ఎస్.వినయకుమార్ బుధవారం చెప్పారు. కరుణానిలయం విద్యాసంస్థల వ్యవస్థాపకులు పొన్నెకంటి బెంజిమెన్ స్మారకంగా గుంటూరు, పల్నాడు, బాపట్ల, ఎన్టీఆర్ జిల్లాల స్థాయిలో పోటీలు జరుగుతాయని, మెన్ సింగిల్స్. మెన్ డబుల్స్, ఉమెన్స్ డబుల్స్, అండర్ 15 బాయ్స్ డబుల్స్, 50 ప్లస్ వెటరన్ డబుల్స్ విభాగాల్లో పోటీలు జరుగుతాయన్నారు. మెన్ డబుల్స్ విన్నర్స్‌కు రూ.10వేలు, రన్నర్స్‌కు రూ.8వేలు, తృతీయ బహుమతి రూ.6వేలు, అలాగే మెన్ సింగల్స్ , ఉమెన్స్ డబుల్స్, అండర్ 15 బాయ్స్ డబుల్స్, 50ప్లస్ వెటరన్స్ విభాగాల్లో ప్రథమ బహుమతి రూ.5వేలు, రన్నర్స్‌కు రూ.4వేలు, తృతీయ బహుమతి రూ.3వేల చొప్పున నగదు బహు మతులు, షీల్డులు అందిస్తామన్నారు. మెన్ డబుల్స్, 50 ప్లస్ వెటరన్ డబుల్స్‌కు రూ.500, వుమెన్స్ డబుల్స్‌కు రూ.400, అండర్ 15 బాయ్స్ డబుల్స్, మెన్ సింగిల్స్‌కు రూ.300చొప్పున ఎంట్రీ ఫీజు ఉంటుందన్నారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు తమ ఎంట్రీలను ఈనెల తొమ్మిదిలోగా నమోదు చేసుకోవాలని, వివరాలకు 9553 902618, 9989773393, 9110303920, 8919 619082 నెంబర్లలో సంప్రదించాల్సిందిగా వారు కోరారు. ఈసందర్భంగా పోటీల కరపత్రాన్ని కిస్బా బృందం ఆవిష్కరించింది. కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఏఈ వసంతరావు, కిస్బా బృందం పివి రాంబాబు, కె.జార్జిథామన్, ఎస్‌కె కరిముల్లా, ఎస్.జర్మియ, కె.శ్రీకాంత్, సిహెచ్ పీటర్‌పాల్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు ఉన్నాయి.. నీటి పన్ను ఇప్పట్లో పెంచొద్దు..

- కమిషనర్ ప్రతిపాదనను తిరస్కరించిన కౌన్సిలర్లు
- రూ.2 కోట్లుగా వినుకొండ మున్సిపల్ బడ్జెట్
- దగ్గర్లోని గ్రామాల విలీనానికి ఒ కౌన్సిలర్ ప్రతిపాదన

సమావేశంలో చైర్మన్ డాక్టర్ దస్తగిరి, ఎజెండాను చదువుతున్న రెవెన్యూ ఉద్యోగి

ప్రజాశక్తి-వినుకొండ

గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది వినుకొండ మునిసిపాలిటికి రూ.2 కోట్ల ఆదాయం ఉందని మునిసిపల్ చైర్మన్ డాక్టర్ దస్తగిరి, కమిషనర్ బి. శ్రీనివాసులు తెలిపారు. బుధవారం మున్సిపల్ కౌన్సిల్ హాల్ లో బడ్జెట్ సమావేశం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో వినుకొండ పురపాలక సంఘం 2023-24 బడ్జెట్ అంచనాలు, 2022-23 సంవత్సరానికి సవరించబడిన బడ్జెట్ అంచనాలు, ప్రతి పాదనలను చదివి వినిపించి కౌన్సిల్ ఆమోదం పొందారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రెండు కోట్ల ఆదాయంలో నడుస్తుందని, తాగునీటి ఆదాయం మాత్రం రూ. 1.13 కోట్ల నష్టాల్లో ఉందని, విద్యుత్తు ఈఎంహెచ్ఎల్ బకాయిలు లేకుండా పాలన సాగుతోందన్నారు. భవిష్యత్తులో వినుకొండ మున్సిపాలిటిని గ్రేడ్-2 నుండి గ్రేడ్-1 కు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. దీనిలో భాగంగా తల్లీపిల్లల హాస్పిటల్ వద్ద నూతన కాంప్లెక్స్ నిర్మా ణంతో మున్సిపాలిటీ అదనపు ఆదాయం వచ్చిందన్నారు. అలాగే, జూనియర్ కాలేజ్ వద్ద మరో 16 షాపులు నిర్మాణ దశలో ఉన్నాయని, ఎన్ఎస్పి స్థలంలో 300 షాపులు నిర్మాణం చేపట్టనున్నట్లు తెలి పారు. షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాలు వేగ వంతంగా జరుగుతున్నాయని, భవిష్యత్తులో నిధులు కొరత, తాగునీటి ఇబ్బందులు లేకుండా చేస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్తులో ప్రతిరోజు శుద్ధమైన తాగునీరు ఇవ్వనున్నట్లు తెలిపారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో చెత్త సేకరణకు 18 వాహనాలు ఏర్పాటు చేయ నున్నట్లు వివరించారు. రూ.1.20 కోట్ల నిధులతో విష్ణునగర్ వద్ద కుంట, చుట్టూ పార్కు, వెల్లటూరు రోడ్ లోని టిడ్కో అపార్టుమెంట్ వరకు రోడ్లు సెంట్రల్ లైటింగ్ వేసి వినుకొండ కొండ చుట్టూ మున్సిపల్ నిధులతో తారు రోడ్డు వేసి టూరిజం ప్రాంతంగా తీర్చిదిద్దడం జరుగుతుందని వివరించారు. కౌన్సిలర్ బాషా మాట్లాడుతూ మున్సిపాలిటి ఆదాయం మరింతగా పెరగాలంటే పట్టణానికి దగ్గరలో ఉన్న గ్రామాలను వినుకొండ మునిసిపల్ పరిధిలోకి తీసుకొచ్చేందుకు గతంలో చేసిన ప్రతిపాదనను అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామాల్లో చెత్త సేకరణ ఆటోలు ఏర్పాటు చేసినట్లుగా మున్సిపాల్టీలోనూ ఏర్పాటు చేయాలన్నారు. వినుకొండకు త్వరలో చెత్త సేకరణ ఆటోలు రాబోతున్నాయని కమిషనర్ చెప్పారు. నష్టాల్లో ఉన్న తాగునీటి బడ్జెట్‌ను అధిగమించేందుకు నీటి పన్ను రూ.100 నుండి రూ.131 వరకు పెంచాలని కమిషనర్ ప్రతిపాదించారు. త్వరలో ఎన్నికలు ఉన్నాయని, ఇప్పట్లో ప్రజలపై పన్నుల భారం వేయడం మంచిది కాదని అధికార పార్టీ కౌన్సిలర్ గంట కాలేశా అభిప్రాయం వ్యక్తం చేశారు. దీంతో నీటి పన్ను పెంపు ప్రతిపాదనను తిరస్కరించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే జీవితం ఆదర్శనీయం

ప్రజాశక్తి - చిలకలూరిపేట

స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ ఉపాధ్యాయులు, అధ్యాపకుల ఫోరమ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం సావిత్రీబాయి పూలే జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఛైర్మన్ షేక్ జాన్ సైదా ముఖ్యఅతిథిగా పాల్గొని ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించారు. జాన్ సైదా మాట్లాడుతూ మహిళలకు సావిత్రి బాయి పూలే జీవితం ఆదర్శనీయమన్నారు. కరోన లాక్ డౌన్ లో ఎక్కువగా ఇబ్బందులకు గురైంది ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ అని ఆవేదన వ్యక్తం చేశారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ ఫౌండేషన్ కు తెలియజేస్తే, వారికి తాము అండగా ఉంటామని చెప్పారు. ముందుగా ప్రముఖ గాయిని దేవరకొండ భారతి ప్రైవేట్ టీచర్స్ పోరాటాల గురుంచి ఒక పాట పాడారు .అసోసియేషన్ వ్యవస్థాపకులు జాఫర్, కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, మాస్టర్ మైండ్ తమీమ్ తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో ఉచిత వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-నూజెండ్ల

మండలంలోని ఉప్పలపాడులో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో బుధవారం విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా నూజెండ్ల పిహెచ్‌సి డాక్టర్ కొండయ్య మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం, పండ్లు, ఫలాలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరికీ వ్యక్తిగత పరిశుభ్రత అవసరమని అన్నారు. అనంతరం విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, సిబ్బందికి రక్తపరీక్షలు నిర్వహించారు. హిమో గ్లోబిన్ పర్సంటేజ్ తక్కువ ఉన్న వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగేశ్వరమ్మ, ఉపాధ్యాయులు ఎఎన్ఎం నాగమణి, ఆశా కార్యకర్తలు ,ఎంఎహెచ్ఓ వెంకటేశ్వరరావు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మస్తాన్, గౌసియా, సుభాని, సరిత పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రంలో దుప్పట్ల పంపిణీ

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని అంగులూరు అంగన్వాడీ కేంద్రంలో బొల్లా వెంకట కోటయ్య సత్యవతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పిల్లల తల్లిదండ్రులకు దుప్పట్లు, చాపలు పంపిణీ చేశారు.మాజీ ఎంపిపి బొల్లా వెంకట కోటయ్య, సత్యవతి దంపతులు నూతన సంవత్సర వేడుకలను నిర్వహించి బాల బాలికలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు క్రమశిక్షణతో మెలగాలని, సేవాభావం కలిగి ఉండాలని అన్నారు. కార్యక్రమంలో బొల్లా రమేష్ బాబు, అంగన్వాడీ కార్యకర్త అరుణకుమారి పాల్గొన్నారు.

గణిత కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్ :
ఆంధ్రప్రదేశ్ గణిత ఫోరం రూపొందించిన గణిత కేలండర్‌ను సత్తెనపల్లి డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి వి.వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షులు ఎ.తిరుమలేష్ బుధవారం ఆవిష్కరించారు. ఫోరం సభ్యులు పి.వెంకటకోటేశ్వరరావు, ఎం.నరేంద్రకుమార్, పి.సత్యనారాయణ రాజు పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రాలకు తాళాలు

జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఐ.మురళి ఆగ్రహం

ప్రజాశక్తి-నకరికల్లు

మండల పరిధిలోని దేచవరం, చీమలమర్రి, నకరికల్లులలోని రైతు భరోసా కేంద్రాలను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఐ.మురళి బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. రైతు భరోసా కేంద్రాలు, మండల వ్యవసాయ శాఖ కార్యాలయానికి తాళాలు వేసి ఉండ డంపై మండల వ్యవసాయ శాఖ అధికారి దేవదాసుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం నకరికల్లు లోని రైతు భరోసా కేంద్రాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన సమయం వరకు రైతు భరోసా కేంద్రాలు తెరిచి ఉంచాలని, లేని పక్షంలో అగ్రికల్చర్ అసిస్టెంట్లను, సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. రబీ సీజన్‌లో ఈ-క్రాప్ బుకింగ్, పీఎం కిసాన్, ఇ-కెవై సిలను, పూర్తి చేశారో లేదో అగ్రికల్చర్ అసిస్టెంట్ లను అడిగి తెలుసు కున్నారు. ఏవైనా పెండింగ్‌లో ఉంటే కనుక వాటిని త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొన్న ధాన్యానికి రైతులకు 21 ఒక్క రోజులలోపు, వారి ఖాతాలలో డబ్బులు జమవుతున్నట్లు చెప్పారు. పొలంబడి గురించి రైతు భరోసా కేంద్రాల సిబ్బందికి అవగాహన కల్పించారు. జిల్లా వ్యవసాయ శాఖాధికారి వెంట ఏడిఏ కృష్ణదేవరాయ, వ్యవసాయ శాఖాధికారి దేవ దాసు రైతు భరోసా కేంద్రాల అగ్రికల్చర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు ఆర్థిక చేయూత : ఎమ్మెల్యే పిన్నెల్లి

ప్రజాశక్తి-మాచర్ల

అర్హత గల ప్రతి పేదవానికి ప్రభుత్వం నుండి వివిధ సంక్షేమ పథకాల పేరిట నగదును నేరుగా వారి ఖాతాల్లో జమచేస్తున్నట్లు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. స్థానిక 8వ వార్డులో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం నవరత్నాల పేరిట అమలు చేస్తున్న సంక్షేమ పథ కాలకు లబ్ధిదారుల ఎంపిక కొనసాగుతూ ఉంటుందన్నారు. అర్హులైన పేదలకు అవసరమైన ఆర్థిక చేయూతను అందించేలా పథకాల అమలు కొనసాగుతాయన్నారు. కార్యక్రమంలో కమిషనర్ ఇవి రమణ బాబు, చైర్మన్ బి.రఘురామిరెడ్డి, కౌన్సిలర్ ఎం.సంతోష్, నాయకులు ఎం.శ్రీనివాస రావు, ఎం. ప్రసాదరావు, మాజీ చైర్మన్ తురకా కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

మండల, గ్రామ సమాఖ్య ప్రతినిధులకు శిక్షణ

ప్రజాశక్తి-నకరికల్లు

స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల, గ్రామ సమాఖ్య ప్రతినిధులకు వారి విధులు, బాధ్యతల గురించి శిక్షణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. రాష్ట్ర కార్యాలయం నుండి వచ్చిన నారాయణ గ్రామ సమైక్య ప్రతినిధులు చేస్తున్న అభివృద్ధి పనులకు సంబంధించిన సాంకేతిక శిక్షణ ఇచ్చారు. అనంతరం సమైక్య ప్రతినిధులకు యూనిఫాం అందజేశారు. ముఖ్యఅతిథిగా పల్నాడు జిల్లా గ్రామీణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ బాలు నాయక్, మండల కన్వీనర్ బి.రాఘవ రెడ్డి, డిపిఎం సంతోష్, ఎంపిడిఓ బి.శ్రీనివాసరెడ్డి, ఎపిఎం సునీత, మండల సమైక్య అధ్యక్షురాలు, జె. ఆదిలక్ష్మి, సిసిలు పాల్గొన్నారు.

వైకల్యాన్ని ఛాలెంజ్‌గా తీసుకోవాలి

ప్రజాశక్తి-మాచర్ల

అవయవ లోపాన్ని శాపంగా కాకుండా ఛాలెంజ్‌గా తీసు కోవా లని రూరల్ సిఐ సమీ ముల్లా సూచించారు. స్థానిక పెన్షన ర్స్ భవనంలో బుధవారం లూయి బ్రెయిలీ జయంతి సం దర్భంగా ప్రపంచ అంధత్వ దినోత్సవాన్ని అబ్దుల్ కలామ్ సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. లూయి బ్రెయిలీ, ఇటీవల మరణించిన కిరాణ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు బచ్చు రామమూర్తి చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన రూరల్ సిఐ మాట్లాడుతూ అంధులమని, వికలాంగులమని ఆధైర్య పడొద్దని అన్నారు. చూపు కోల్పోయినప్పటికి పట్టుదలతో చదివి, చదివిన స్కూల్‌లోనే ప్రొఫెసర్‌గా చేరి, అంధుల కోసం లిపిని తయారు చేసిన లూయి బ్రెయిలీ ప్రపంచ అంధులకు ఆదర్శనీయుడన్నారు. రిటైర్డు డిప్యూటి డిఈఓ గాదె రామ కృష్ణారావు మాట్లాడారు. 50 మంది అం ధులు, విక లాంగులు, వృద్ధులకు రెడీమేడ్ షర్ట్స్, రగ్గులు, స్టీల్ వాటర్ బాటిల్స్, చీరలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వికలాంగుడు కోటేశ్వరరావుకు మూడు చక్రాల బండిని ఉచితంగా అందజేశారు.

ప్రజాశక్తి-ముప్పాళ్ల :
వరల్డ్ బ్రెయిలి దినోత్సవ వేడుకలను స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని భవిత సెంటర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి.పార్వతి మాట్లాడుతూ అంధుల కళ్ళలో వెలుగులు నింపిన గొప్ప విద్య ప్రదాత బ్రెయిలి అని కొనియాడారు. ఉపాధ్యాయులు సురేష్, అర్జున్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రమేష్‌ను సత్కరిస్తున్న శతాబ్ది ఉత్సవ కమిటీ సభ్యులు

హార్మోనిస్ట్ రమేష్‌కు సత్కారం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

స్థానిక బోస్‌రోడ్డులోని పెమ్మసాని థియేటర్‌లో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ సారధ్యంలో నిర్వహిస్తున్న ఎన్టీఆర్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఎన్టీఆర్ నటించిన శ్రీకృష్ణ సత్య చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించారు. అలాగే కళాకారుల సత్కారాల్లో భాగంగా పట్టణానికి చెందిన ప్రముఖ హార్మోనిస్ట్ కొల్లేటి రమేష్‌ను ఉత్సవ కమిటీ సభ్యులు పెమ్మసాని పోతురాజు, ఈదర శ్రీనివాసరావు, గుమ్మడి ప్రసాద్, పాలడుగు మల్లేశ్వరరావు, తరణి హేమంత్‌కుమార్ సత్కరించారు. కార్యక్రమంలో డి.భవాని, ఎన్టీఆర్ జగన్, ఎం.రాఘవరావు, డి.భాస్కర్, ఎం.శ్రావణ్, ఎన్.శ్రీనివాస్, మహేష్ పాల్గొన్నారు.

విద్యార్థులతో కలసి ఎంఇఒ భోజనం

ప్రజాశక్తి -పొన్నూరు రూరల్

పొన్నూరు మండల విద్యా శాఖధికారి రుద్రపాటి శోభచంద్ జడ్‌పిహెచ్ స్కూల్ నిడుబ్రోలులో బుధవారం పిల్లలతో కలసి భోజనం చేసి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోస్టర్‌ను అవిష్కరిస్తున్న అధ్యాపకులు

30 నుంచి కెఎల్‌యులో జాతీయ క్రీడలు

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

కెఎల్ విశ్వవిద్యాలయం క్రీడల విభాగం అద్వర్యంలో కోనేరు లక్ష్మయ్య మెమోరియల్ ట్రోఫీ 2023 బ్రోచర్‌ను బుదవారం విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారధివర్మ అధికారికంగా విడుదల చేసినట్లు క్రీడల అసోసియేట్ డీన్ డాక్టర్ కె.హరికిషోర్ ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 30నుండి పిబ్రవరి 1వ తేది వరకు జరిగే ఈ జాతీయ క్రీడల్లో బాగంగా పురుషుల విబాగంలో బాడ్మింటన్ సింగిల్, డబుల్, కబడ్డీ, వాలీబాల్, హ్యాండ్ బాల్, ఖో ఖో, చదరంగం నిర్వహిస్తుండగా మహిళల విబాగంలో చదరంగం, బాడ్మింటన్ సింగిల్, ఖో ఖో క్రీడలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. వడ్డేశ్వరంలోని కెఎల్ విశ్వవిద్యాలయం గ్రీన్ ఫీల్డ్ మైదానంలో జరిగే ఈ జాతీయ స్థాయి క్రీడలకు దేశంలోని పలు రాష్ట్రాల నుండి క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ంజాశీతీంఏఎశ్రీబఅఱజవతీంఙ.ఱఅ కు ఈ మెయిల్ పంపడం ద్వారా గాని లేదా 9177691248 ఫోన్ చేసి తమ పేరును నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కెఎల్ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్.జి.పార్ధసారధివర్మ, ప్రో.వైస్ చాన్సలర్ డాక్టర్. ఎన్.వెంకటరామ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎ.జగదీష్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.కె.రామకష్ణరావు, సిఎస్‌ఇ విభాగ అధిపతి డాక్టర్ టి.పవన్ కుమార్, సలహాదారు, విద్యార్ధి వ్యవహారాల డీన్ డాక్టర్ హబీబుల్లాఖాన్, వ్యాయామ అధ్యాపకులు డాక్టర్ కె.సుజాత తదితరులు పాల్గొన్నారు.

పోలియో మహమ్మారిని దేశం నుండి తరిమికొట్టాలి

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

పోలియో మహమ్మారిని భారతదేశం నుండి పూర్తిగా తరమికొట్టాలని కెఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయం విద్యార్థి సంక్షేమ విభాగ డీన్ డాక్టర్ సిహెచ్.హనుమంతరావు పిలుపునిచ్చారు. బుధవారం వర్సిటీ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు వడ్డేశ్వరంలో ఇంటింటికి వెళ్లి పోలియో టీకాపై అవగాహన కల్పించినట్లు ఆయన తెలిపారు. పోలియో పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. 5 సంవత్సరాల లోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో టీకా వేయించాలని కోరారు. ఏవిదంగా టీకాలు ఇప్పించాలో వివరించినట్లు సలహాదరు, విద్యార్థి వ్యవహారాల డీన్ డాక్టర్ హబీబుల్లాఖాన్ తెలిపారు. పిల్లలకు తల్లిదండ్రులు నిర్ణీత సమయంలో పోలియో టీకాలు ఇప్పించి పోలియో రహిత దేశంగా తీర్చిదిద్దుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సలహాదారు,విద్యార్థి వ్యవహారాల డీన్ డాక్టర్ కెఆర్ఎస్. ప్రసాద్ సూచించారు. సేవా కార్యక్రమంలో పాల్గొన్న వాలంటీర్లను వైస్ ఛాన్సలర్ డాక్టర్ పార్థసారధి వర్మ, ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎన్. వెంకట్రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఏ. జగదీష్, సాక్ డైరెక్టర్ పి. సాయి విజయ్, అసోసియేట్ డీన్ డాక్టర్ కె. రూతు రమ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ పి. శ్రీకాంత్ రెడ్డి అభినందించారు. పి. సురేష్, జి. చంద్రశేఖర్‌లు సమన్వయకర్తలుగా వ్యవహరించారు.

ఇంటింటికి తిరిగి అవగాహన కల్పిస్తున్న కెఎల్‌యు విద్యార్థులు

ఆళ్లకు తెలుగుతేజం జాతీయ సేవా పురస్కారం

ఆళ్ళ నాగేశ్వరరావు

ప్రజాశక్తి-తెనాలి: పట్టణానికి చెందిన కవి, రచయిత ఆళ్ళ నాగేశ్వరరావు తెలుగుతేజం జాతీయ సేవా పురస్కారానికి ఎపికయ్యారు. తెలంగాణా రాష్ట్రం నల్గొండకు చెందిన పుడమి సాహితీ వేదిక నాల్గవ వార్షికోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లోని నిష్టాతులకు అందిస్తున్న పురస్కారాల్లో భాగంగా సాహితీ రంగంలో తనకు అవకాశం లభించినట్లు నాగేశ్వరరావు బుధవారం తెలిపారు. ఈనెల 8న నల్గొండ జిల్లా చిట్యాలలో నిర్వహించే సభలో ఆళ్ళ పురస్కారాన్ని అందుకోనున్నారు. ఈమేరకు సంస్థ అధ్యక్షులు డాక్టర్ చిలుముల బాల్‌రెడ్డి పంపిన ఆహ్వానాన్ని ఆయన అందుకున్నారు. గుంటూరు-2 డిపోలో కండక్టర్‌గా పనిచేస్తూ సాహితీ రంగంలో తనదైన ముద్రవేసుకుని, నూతన సంవత్సరంలో ప్రతిష్టాత్మకమైన పురస్కారానికి ఎంపికైన ఆళ్ళను పలువురు సాహితీ ప్రియులు కాకరపర్తి సుబ్రహ్మణ్యం, ఎం.వి రఘునాధరావు, షేక్ అబ్దుల్‌హకీంజాని, యిడపలపాటి సుబ్బారావు, పట్టణ ప్రముఖులు అభినందించారు.

రికార్డులను పరిశీలిస్తున్న కమిషనర్ జస్వంతరావు

సచివాలయ సిబ్బందికి సమయపాలన తప్పనిసరి

ప్రజాశక్తి-తెనాలి

వార్డు సచివాలయాల్లో పని చేస్తున్న సిబ్బంది సమయ పాలన తప్పనసరిగా పాటించాలని మున్సిపల్ కమిషనర్ ఎం. జస్వంతరావు అన్నారు. బుధవారం పట్టణంలోని 5, 6 వార్డులలోని 6, 7 వార్డు సచివాలయాలను ఆయన పరిశీలించారు. ముందుగా సిబ్బందితో మాట్లాడుతూ వార్డు సచివాలయాల సిబ్బంది ప్రభుత్వ మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని అన్నారు. ప్రభుత్వ పథకాలను సచివాలయాల్లో ప్రదర్శించటం, రికార్డుల నిర్వహణను సిబ్బంది ద్వారా తెలుసుకున్నారు. సందర్శకులతో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. ఆయన వెంట సచివాలయాల మేనేజర్లు, సిబ్బంది ఉన్నారు.

వెలగ శ్రీవల్లిని సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

అక్షయ విద్యాలయం కరస్పాండెంట్ శ్రీవల్లికి సత్కారం

ప్రజాశక్తి -ప్రత్తిపాడు

అక్షయ విద్యాలయం కరస్పాండెంట్ వెలగ శ్రీవల్లి సావిత్రిబాయి పూలే పురస్కారం లభించిన సందర్భంగా ఉపాధ్యాయులు బుధవారం స్థానిక విద్యాలయంలో ఘనంగా సత్కరించారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ప్రతిభా పురస్కారాల ఉత్సవంను మంగళవారం యుటిఎఫ్, కెవిఆర్‌అండ్ జయలక్ష్మీ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రవైట్ స్కూల్ తరపున ప్రత్తిపాడు మండలంలోని అక్షయ విద్యాలయం కరస్పాండెంట్ వెలగ శ్రీవల్లి ఎమ్మెల్సీ కె.ఎస్ లక్ష్మణరావు చేతుల మీదుగా అవార్డును, మెమొంటోను అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అవార్డును అందుకోవడం చాల సంతోషంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు నూతన పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి -మేడికొండూరు

కులం, మతం, ప్రాంతం, పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్ పంపిణీ చేస్తున్నామని తాడికొండ ఎమ్మెల్యే,వైసిపి అధికార ప్రతినిధి డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి అన్నారు. బుధవారం మేడికొండూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పింఛన్ల వారోత్సవాల్లో భాగంగా ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు సమన్వయంతో ఉంటూ పార్టీ పథకాలను అందరికీ అందజే యాలన్నారు. కొత్తగా మంజూరైన పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మన్నవ స్వప్న రాజేష్, ఎంపీడీవో ఎం శోభారాణి, తాసిల్దార్ జి కరుణకుమార్, పలువురు వైఎస్‌ఆర్సిపి నాయకులు మండల అధికారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి: తాడేపల్లి పట్టణంలో నూతనంగా మంజూరైన 250 మందికి పింఛన్లను బుధవారం ఎంటిఎంసి జోనల్ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గం మొత్తం 2,116 పింఛన్లు మంజూరు అయ్యాయన్నారు. పేద, మధ్యతరగతి ప్రజల్లో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వృద్ధులు, వితంతువులతో పాటు మొత్తం 13 రకాల పింఛన్లు అందజేస్తున్నట్లు చెప్పారు. గతంతో పింఛను తీసుకోవాలంటే జన్మభూమి కమిటీల వద్దకు వెళ్లాల్సి వచ్చేదని, నేడు ఆ పరిస్థితి లేకుండా ఇళ్ల వద్దకే పింఛను అందజేయడం జరుగుతుందని చెప్పారు. ఎంటిఎంసి కమిషనర్ శారదాదేవి, డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు, డిఇ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పింఛన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే ఆర్‌కె, ఎమ్మెల్సీ హనుమంతరావు

కేలండర్‌ను అవిష్కరిస్తున్న రజక వృత్తిదారుల సంఘం సభ్యులు

కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-తాడేపల్లి

రాష్ట్రంలోని బిసి తరగతుల వృత్తిదారులందరూ ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలని రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.భాస్కరయ్య కోరారు. బుధవారం తాడేపల్లి గౌడ కళ్యాణ మండపంలో రజకవృత్తిదారుల సంఘం ముద్రించిన 2023 నూతన సంవత్సర కేలండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భాస్కరయ్యతో పాటు రామ్ ఆసుపత్రి వైద్యులు పలగాని శ్రీనివాసరావు మాట్లాడుతూ జనాభాలో సగ భాగమున్న బిసి సామాజిక వర్గానికి రాజ్యాధికారం అందని ద్రాక్షలా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రజకులకు సామాజిక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలన్నారు. అక్రమ కేసుల నుంచి విముక్తి చేయాలని కోరారు. రజకవృత్తిదారులు నేటికీ దోపిడీకి గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రజకవృత్తిని సామాజిక సేవగా పరిగణించాలని కోరారు.కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు ఎం.రవి, వెంకటేశ్వరరావు, డి.సుబ్బారావు, టి.శ్రీనివాస్, ఇ.రామారావు, ఎం.సుబ్బారావు, కె.వీరాంజనేయులు, ఎం.సాంబశివరావు, జి.శ్రీను, ఎం.శివ, టి.శివయ్య, బాబూరావు పాల్గొన్నారు.

ప్రత్తిపాడు బస్టాండ్‌ను పరిశీలించిన డిఎం

ప్రజాశక్తి -ప్రత్తిపాడు

ప్రత్తిపాడు ఆర్‌టిసి బస్టాండ్‌ను బుధవారం ఆర్‌టిసి డిపో మేనేజర్ రామకృష్ణారావు పరిశీలించారు. బస్టాండ్‌లోని దుకణాలు , మరుగుదొడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్టాండ్ బాగుచేసుకునేందుకు దాతలు సహకరించాలని దుకాణల్లోకి వర్షపు నీరు కారుతూ వ్యాపారం చేసుకోవడానికి వీలు లేకుండా ఉందని, పరిసరాల ప్రాంతమంతా దుర్గంధంతో వెదజల్లుతుందని అన్నారు. దాతలు ముందుకొచ్చి బస్టాండ్‌ను అభివృద్ధి చేయాలని కోరారు. అనంతరం వర్షం పడితే వర్షపు నీరు బస్టాండ్‌లోకి వస్తున్న కాలువను పరిశీలించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ నరసింహారావు , ఆర్‌టిసి సిబ్బంది పాల్గొన్నారు.

మోహనరావుకు పలువురు అభినందన

ప్రజాశక్తి-పెదనందిపాడు

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) గుంటూరు జిల్లా డిప్యూటీ సెక్రటరీ జనరల్‌గా రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్‌టియు) గుంటూరు జిల్లా అధ్యక్షులు గేరా మోహనరావు ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. ఆయన ఎంపిక చేయడం పట్ల ఎస్టియు పెదనందిపాడు మండలం శాఖ పక్షాన హర్షం వ్యక్తం చేస్తున్నట్లు అధ్యక్ష ప్రధాన,కార్యదర్శులు తుపాకుల వాసు, కే.శివ శంకర్రావు గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి చందా నరసింహారావులు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా గేరా మోహనరావు మాట్లాడుతూ ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఫ్యాప్టో తరపున పోరాడతామని తెలిపారు. ఎస్‌టియు రాష్ట్ర పూర్వ అధ్యక్షులు సిహెచ్ జోసెఫ్ సుధీర్ బాబు, ఎస్‌టియు నాయకులు వై శ్యాంబాబు, ఎంపీ సుబ్బారావు, కొరివి అనిల్ కుమార్, సిహెచ్ ఉమా, పి రమాదేవి, మోహనరావుకు అభినందనలు తెలియజేశారు.

హిందీ విభాగాధిపతి విజయకుమారికి పిహెచ్‌డి

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక సాంబశివపేటలోని ప్రభుత్వ మహిళా కళాశాల హిందీ విభాగాధిపతి కోడి విజయకుమారికి ఆంధ్ర విశ్వ విద్యాలయం పిహెచ్‌డి ప్రదానం చేసింది. విజయకుమారి 'నాసీరా శర్మ కి ఉపన్యాసోం మే చిత్రిత్ నారీ కి సమస్యాయే' అంశంపై పరిశోధన చేశారన్నారు. ప్రొఫెసర్ సయ్యద్ మెహరూన్ మార్గదర్శకత్వంలో ఆమె పరిశోధన చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.ఆర్.జ్యోత్స్నకుమారి, సహచర అధ్యాపకులు ఆమెను అభినందించారు.

విజ్ఞాన్స్ అధ్యాపకుడికి జాతీయస్థాయి పేటెంట్

ప్రజాశక్తి-గుంటూరు

వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ అప్లైడ్ సైన్సెస్ అండ్ హ్యూమానిటీస్ విభాగంలోని ఇంగ్లీష్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన ప్రొఫెసర్ గోమఠం మోహనాచార్యులుకు జాతీయస్థాయి పేటెంట్ మంజూరైందని వర్సిటీ వైస్ ఛాన్సలర్ కార్యాలయం బుధవారం తెలియజేసింది. 'లాంగ్-టర్మ్ ఎడ్యుకేషనల్ ప్రాక్టీసెస్ ఇన్ ఇండియన్ క్లాస్‌రూమ్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్స్' అనే అంశంపై పరిశోధన చేసినందుకు, ప్రముఖ ఇంటలెక్చువల్ ప్రాపర్టీస్ ఇండియన్ అథారిటీ పేటెంట్‌ను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించింది. విజన్ 2030 ఆధారంగా నిర్దేశించిన లక్ష్యాలను సాధించేదిశలో తరగతి గదిలో నిర్వర్తించాల్సిన భాష పాఠ్య ప్రణాళికలు, ఆచరణాత్మక తీరు తెన్నుల స్వరూప స్వభావాలను వివరించడం వలన పేటెంట్ లభించిందని

తెలియజేసింది. ఈ పేటెంట్ రూపకల్పనలో జి.నారాయణమ్మ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, విద్యా జ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీతో పాటు రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రముఖ కళాశాలలోని అధ్యాపకులతో సంయుక్తంగా ఇండియన్ పేటెంట్ పొందారని పేర్కొంది. ఈ సందర్భంగా ప్రొఫెసర్ గోమఠం మోహనాచార్యులను విజ్ఞాన్స్ చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది అభినందించారు.

అధికారులకు యోగా శిక్షణ ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు

యోగాసనాలు వేస్తున్న జెసి, ఇతర అధికారులు

స్థానిక కలెక్టరేట్ ప్రాంగణంలో బుధవారం ఉదయం వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులకు యోగా శిక్షణ ప్రారంభించారు. హృషికేష్‌లో తర్ఫీదు పొందిన యోగా మాస్టర్లు అధికారులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ చక్కని ఆరోగ్యంతో ఉద్యోగ బాధ్యతలు చురుగ్గా నిర్వర్తించగలరనే ఆలోచనతో జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి చొరవతో ఉద్యోగులకు యోగా శిక్షణ ప్రారంభించినట్లు చెప్పారు. 40 ఏళ్లుదాటిన తరువాత రక్తపోటు, డయాబెటిస్, హైపెర్ టెన్షన్, బ్యాక్ పెయిన్, స్పాండిలైటిస్ వంటి అనారోగ్య సమస్యలు వస్తుంటాయని, వాటి నుండి ఉపశమనం కల్పించడానికి యోగ ఒక మంచి సాధనంగా ఎంచుకోవచ్చన్నారు.కార్యక్రమంలో డిఆర్ఓ కె.చంద్రశేఖర్‌రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భాస్కర్ నాయుడు, డీఆర్డీఏ, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్లు హరిహరనాథ్, యుగంధర్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, డియంఅండ్‌హెచ్ఓ డాక్టర్ సుమయాఖాన్, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ లక్ష్మీ, పంచాయితీ రాజ్ పర్యవేక్షక ఇంజనీర్ బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గాన్ని అభినందిస్తున్న డిఎఒ వెంకటేశ్వర్లు, అసోసియేషన్ రాష్ట్ర నాయకులు

వ్యవసాయాధికారుల సంఘం

నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-గుంటూరు

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయాధికారుల సంఘం జిల్లా నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా ఓ.ఎస్.సునీల్‌కుమార్, బి.గౌతమ్ ప్రసన్న ఎన్నికయ్యారు. ఈ మేరకు బుధవారం స్థానిక కృషి భవన్‌లో జరిగిన ఎన్నికల్లో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కోశాధికారిగా డి.వెంకట్రామయ్య, సంయుక్త కార్యదర్శులుగా కె.రమణకుమార్, కె.అన్నపూర్ణమ్మ, ఉపాధ్యక్షులుగా పి.నరసింహారావు, ఈసీ సభ్యులుగా కె.వెంకట్రావు, కె.అరుణకుమారి, యం.ఝాన్సీవాణిరెడ్డిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయాధికారుల సంఘం అధ్యక్షులుగా కె.బాలభాస్కర్ ఎన్నికల అధికారిగా, అమరావతి యూనిట్ సెక్రెటరీ యం.ప్రేమశేఖర్ అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్‌గా వ్యవహరించారు. అలాగే గుంటూరు జిల్లా వ్యవసాయాధికారి నున్నా వెంకటేశ్వర్లు, ఉప వ్యవసాయ సంచాలకులు పి.రామాంజనేయులు ఎన్నికలను పర్యవేక్షించారు.నూతన కార్యవర్గానికి రాష్ట్ర అధ్యక్షులు, జిల్లా వ్యవసాయాధికారి, తదితరులు అభినందనలు తెలిపారు.

పాలిటెక్నిక్ స్పోర్ట్స్‌మీట్ ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు జిల్లా స్థాయి ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ స్థానిక బిఆర్ స్టేడియంలో నల్లపాడులోని ప్రభుత్వ ఎంబిటిఎస్ పాలిటెక్నిక్ ఆధ్వర్యంలో బుధవారం ప్రారంభం అయ్యింది. ఈ సందర్భంగా ఎంబిటిఎస్ ప్రిన్సిపాల్ టి.శేఖర్ అధ్యక్షతన జరిగిన ప్రారంభ సభలో ఐటిసి, అగ్రి డివిజన్ వైస్ ప్రెసిడెంట్ పి.వీరాస్వామి ముఖ్య అతిథిగా హాజరై స్పోర్ట్స్ మీట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి వీరాస్వామి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు, క్రీడలనూ జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలని, క్రీడల ద్వారా అంతర్జాతీయ

త్రోబాల్ ఆడుతున్న విద్యార్థులు

స్పోర్ట్స్‌మీట్ ప్రారంభ సూచికగా పావురాళ్లు, బెలూన్లు ఎగురవేస్తున్న అతిధులు

ఖ్యాతిని ఆర్జించటానికి అవకాశం ఉంటుందన్నారు. ప్రిన్సిపాల్ శేఖర్ మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడల ద్వారా శారీరక, మానసిక వికాసం లభిస్తుందన్నారు. ఈ స్పోర్ట్స్ మీట్‌కు జిల్లా వ్యాప్తంగా ఉన్న 24 ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల నుండి సుమారు 600 మందికిపైగా విద్యార్థులు పాల్గొన్నారు. ముఖ్య అతిథుల స్పోర్ట్స్‌మీట్ ప్రారంభ సూచికగా పావురాళు ,, బెలూన్లు ఎగురవేశారు. విద్యార్థులు వారి కళాశాల జెండాలు, ప్లకార్డులు పట్టుకొని మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు. మొదటి రోజు వాలీబాల్, కబడ్డీ, టేబుల్ టెన్నిస్, చెస్, షటిల్, బ్యాట్మింటన్, అలాగే పలు అథ్లెటిక్ ఈవెంట్స్ నిర్వహించారు.

రూ.150 కోట్లతో అభివృద్ధి పనులు

నగర కమిషనర్ కీర్తి చేకూరి

ప్రజాశక్తి - గుంటూరు

గుంటూరు నగరంలోని 57 వార్డుల్లో రూ.150 కోట్ల విలువైన అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, అందులో డ్రైన్లు, రోడ్ల నిర్మాణాలకే రూ.70 కోట్లను కేటాయించామని నగర కమిషనరు కీర్తి చేకూరి తెలిపారు. బుధవారం కమిషనరు బ్రాడీపేట 1వ లైన్‌లో రూ.50 లక్షలతో 600 మీటర్లు నిర్మాణం చేసిన సిసి రోడ్డును పరిశీలించి, నాణ్యత, కొలతలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ప్రతి వార్డులో సుదీర్ఘ కాలం నుండి పెండింగ్‌లో ఉండి, ప్రజల రాకపోకలకు ఇబ్బందిగా ఉన్న పలు రోడ్లకు నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి చేపట్టినట్లు చెప్పారు. అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలు నూటికి నూరు శాతం పాటించేలా ఎమినిటి కార్యదర్శులు, ఇంజినీరింగ్ అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. బ్రాడీపేట. పనుల్లో నాణ్యతా లోపాలు గుర్తిస్తే కాంట్రాక్టర్‌తో పాటు ఇంజినీరింగ్ అధికారులు, ఎమినిటి కార్యదర్శులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కాంట్రాక్టర్లు నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేసేలా ఎమినిటి కార్యదర్శులు పర్యవేక్షణ చేయాలన్నారు. అనంతరం బందావన్ గార్డెన్స్ మెయిన్ రోడ్డు ఆక్యుపెన్సీకి దరఖాస్తు చేసుకున్న భవనంను పరిశీలించి, ప్లాన్ ప్రకారం నిర్మాణం ఉన్నదీ, లేనిది తనిఖీ చేశారు.సెట్ బ్యాక్‌లు, ర్యాంప్, సెల్లార్, మాస్టర్ ప్లాన్ ప్రకారం రోడ్డు వైడనింగ్ పోర్షన్ పరిశీలించారు.భవన నిర్మాణ సమయంలోనే అనుమతి పొందిన ప్లాన్ ప్రకారమే జరిగేలా

సిసి రోడ్ల నాణ్యతను పరిశీలిస్తున్న కమిషనర్

చూడాలని ప్లానింగ్ కార్యదర్శిని ఆదేశించారు. నిర్మాణదారులు భవన నిర్మాణ అనుమతికి దరఖాస్తు చేసిన సమయంలోనే ఖాళీ స్థల పన్ను చెల్లింపు రశీదు తప్పనిసరిగా తనిఖీ చేయాలన్నారు.సచివాలయ కార్య దర్శులతో మాట్లాడుతూ కార్యదర్శులు ప్రభుత్వం నిర్దేసించిన మేరకు టీం వర్క్‌తో విధులు నిర్వహించాలన్నారు. పారిశుధ్య పనులు పక్కాగా జరిగేలా అందరూ సంయుక్త భాధ్యత తీసుకోవాలన్నారు. పర్యటనలో సిటీ ప్లానర్ మూర్తి, ఈఈ.సుందర్రామిరెడ్డి, డి.ఈ.ఈ. మహ్మద్ రఫిక్, ఎసిపి బాబు రావు, టిపిఎస్ హదయరాజు, ఏ.ఈ.లు సునీల్ కుమార్, అనూష పాల్గొన్నారు.

పక్కాగా శాశ్వత భూ హక్కు సర్వే

పొన్నూరు పట్టణంలో సర్వేను ప్రారంభించిన కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూరక్ష పథకంలో భాగంగా గ్రామాలు, పట్టణాల్లోని ఆవాస ప్రాంతాలలో తొలిసారిగా జరుగుతున్న భూ సర్వేను భూ యజమానులను భాగస్వాములను చేస్తూ ఉద్యోగులు బాధ్యతగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం పొన్నూరులోని జిల్లా క్రీడాభివృద్ధి సంస్థ స్టేడియంలో పొన్నూరు పట్టణం ఆవాస ప్రాంతాల భూ సర్వే కార్యక్రమాన్ని కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణ శర్మతో కలసి లాంఛనంగా ప్రారంభించారు. భూ సర్వేలో పాల్గొనే వార్డు అడ్మిన్, రెవెన్యూ అసిస్టెంట్లు, ప్లానింగ్ సెక్రటరీలతో కలెక్టర్ మాట్లాడుతూ దేశంలోనే తొలిసారిగా రాష్ట్రంలో వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూరక్ష పథకం ద్వారా భూముల సర్వే చేసే చారిత్రాత్మకమైన కార్యక్రమానికి సిఎం జగన్‌మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. బ్రిటిష్ వారు 1905 నుంచి 1930 వరకు గ్రామీణ ప్రాంతాల్లోని వ్యవసాయ భూములను సర్వే చేసి ఆర్ఎస్ఆర్ రికార్డును రూపొందించారని, దీని ఆధారంగా ప్రస్తుతం భూ హక్కులను కల్పించటం జరుగుతుందన్నారు. భూములు రీ సర్వే 100 ఏళ్ల క్రితం జరగటంతో ఇప్పటికే క్షేత్రస్థాయిలో అనేక మార్పులు రావటంతో భూ వివాదాలు పెరుగుతుండటంతో వ్యవసాయ భూముల రీసర్వేను ప్రారంభించటం జరిగిందన్నారు. అయితే పట్టణాలు, గ్రామాలలోని అవాస ప్రాంతాలలో ఇప్పటి వరకు భూ రికార్డులు లేకపోవటంతో తొలిసారిగా అవాస ప్రాంతాలలోని భూ సర్వే నిర్వహించటం జరుగుతుందన్నారు. భూ వివాదాలు శాశ్వత పరిష్కారంతోపాటు భూయజమానులకు జియో కోఆర్డినేట్స్‌తో పాటు, క్యూఆర్ కోడ్ కూడిన హక్కు పత్రాలను అందించటం జరుగుతుం దన్నారు. భూముల సర్వేలోని అన్ని ప్రక్రియాలలో డ్రోన్‌ఫ్లై, గ్రౌండింగ్ ట్రూతింగ్, వ్యాలిడేషన్‌లలో భూ యజమానులను భాగస్వామ్యంతోనే నిర్వహించాలన్నారు. పొన్నూరు

డ్రోన్‌తో సర్వేను ప్రారంభిస్తున్న కలెక్టర్

పట్టణం 45 చదరపు కీమీ విస్తీర్ణంలో ఉందని, డ్రోన్ ప్రతి రోజు 3 చదరపు కీమీ విస్తీర్ణంనుఫ్లై చేస్తుందని, 15 నుంచి 20 రోజుల్లో డ్రోన్ ఫ్లై పూర్తి అయి ఓఆర్ఐ మ్యాప్‌లు అందుబాటులోకి వస్తాయన్నారు. ఓఆర్ఐ మ్యాప్‌లు వచ్చిన తరువాత అన్ని ప్రక్రియలు నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం పర్యవేక్షణ అధికారులు, క్షేత్రస్థాయి ఉద్యోగులు సమన్వయంతో పూర్తి చేయాలన్నారు. జిల్లాలో వ్యవసాయ భూముల రీసర్వేకు సంబంధించి 90 గ్రామాల్లో డ్రోన్‌ఫ్లై పూర్తి అయ్యిందని, 21 గ్రామాలకు సంబంధించి ఓఆర్ఐ మ్యాప్‌లు వచ్చాయన్నారు. ఇప్పటికే జిల్లాలో ఐదు గ్రామాల్లో రీసర్వే పూర్తి అయ్యిందన్నారు. కార్యక్రమంలో పొన్నూరు మున్సిపల్ కమిషనర్ రాధా, ఇన్చార్జి తహశీల్దారు రత్నం, రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పరేషన్ డైరక్టర్ దాసరి నారాయణరావు, రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ మెంబర్ షేక్ సైపూల్లా, మున్సిపల్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.